సాక్షి 24|7

గుంటూరు

శనివారం
6-1-2018

వైభవంగా విజ్ఞాన్ మహోత్సవ్

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో విజ్ఞాన్ మహోత్సవ్ 2018 కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి రెండు వేల మందికిపైగా విద్యార్థులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటారు.



16లో



భక్తి సోపానం

మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రాంగణంలో అశ్వమేథ గాయత్రీయాగం శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేశ, విదేశాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా 11 వేల కలశాలతో యాత్ర నిర్వహించారు. యాగం ఈ నెల 8వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

18లో



శాంతి కపోతం

సారే జహాసే అచ్ఛా.. హిందూ సితా హమారా...అనే సమైక్యతా రాగంతో నగరం మార్మోగింది. ముస్లిం సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని కుల, మత, ప్రజా సంఘాలు పార్టీలకు అతీతంగా శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించాయి. భారతీయులమంతా ఒక్కటే అనే భావన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు ఎమ్మెల్యే ముస్తఫా చెప్పారు.

8లో



కట్టలు తెగిన అక్రమాలు

- అక్రమాలకు అడ్డాగా నరసరావుపేట తహసీల్దార్ కార్యాలయం
- కార్యాలయ సిబ్బంది అవినీతి లీలలు
- గతంలో లీగల్ హెయిర్ విషయంలో తప్పుడు ధ్రువీకరణ పత్రం మంజూరు
- తాజాగా కిడ్నీ రాకెట్‌లో కళ్లు మూసుకుని సంతకాలు చేసిన వైనం

రేషన్ కార్డుకో రేటు, అడంగల్‌కో రేటు, ఉన్నది ఉన్నట్టుగా ఇవ్వాలంటే దానికో రేటు, ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టుగా సృష్టించాలంటే దానికీ సెపరేటు, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్‌లో కుటుంబ సభ్యులనే మార్చేయాలా దానికీ ఓ రేటుందండోయ్..ఇవే కాదు ఆధార్ కార్డుల్లో మనుషులొకరు, పేర్లొకరివీ ఉన్నా పనులు చక్కబడతాయి..ఫ్రీగా అనుకునేరు..దానికీ ప్రత్యేకమైన రేటుంది. అయితే కొంచెం ఘాటెక్కువ. అయినా ఫర్వాలేదనుకుంటే నరసరావుపేట తహసీల్దార్ కార్యాలయానికి వచ్చేయండి..ఇక్కడ ఇలాంటి అక్రమాల చిట్టాలు తీసేకొద్దీ పుట్టలు పగులుతున్నాయి. ప్రజల రక్తం పీల్చే లంచగొండుల బాగోతాలు గుట్టలుగుట్టలుగా బయటపడుతున్నాయి.



కిడ్నీ దాత రావూరి రవి పేరుతో మంజూరైన సర్టిఫికెట్

18లో

ఐదోసారీ.. వెరీ సారీ



గుంటూరు రూరల్ మండలం చిన్నపలకలూరులో విద్యార్థులతోనే ప్రారంభమైన జన్మభూమి సభ

2లో

రండి బాబూ రండి ..రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇలా అనేక పథకాలు మీ ముంగిట్లోకి నడిపించేందుకు అధికారులు, పాలకులు వచ్చేశారు. త్వరగా రండి అని మైకుల్లో ఎంత గొంతు చించుకుని అరిచినా జన్మభూమి సభలకు ప్రజలు రావడం లేదు. ఇప్పటికే నాలుగు సార్లు జన్మభూమి సభల్లో పెట్టిన దరఖాస్తులకు అతీగతీ లేకపోవడంతో ఐదోసారి ప్రజలు వెరీ సారీ అంటున్నారు. దీంతో అధికారులు పాఠశాలల విద్యార్థులను తీసుకొచ్చి సభా ప్రాంగణాన్ని నింపేస్తున్నారు. వీరికి పాలకుల ప్రసంగాలు ఏం అర్థమవుతాయో ?, అధికారులు చెప్పే పథకాల ప్రచారాలు ఎలా తెలుస్తాయో ? ఒక్కసారి ఆలోచించండి.

గొట్టిపాడు.. అదే గోడు



గొట్టిపాడులో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరువర్గాల మధ్య రాజీ కుదురుతుందనుకుంటున్న తరుణంలో శుక్రవారం దళితవాడ మహిళలు రోడ్డెక్కి ధర్నాకు దిగారు. తమ డిమాండ్లు పరిష్కరించాల్సిందేనంటూ పట్టుబట్టారు. డీఎస్పీ సరిత, ప్రజా సంఘాల నాయకుడు వైకే గ్రామానికి వచ్చి వారితో చర్చలు నిర్వహించారు.

13లో

గందరగోళంగా జన్మభూమి సభలు

- ఫ్లెక్సీల్లో మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ నేతల ఆగ్రహం
- సొంత గ్రామంలో అభివృద్ధికి కోడెల అడ్డు పడుతున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆగ్రహం
- లంక భూములను తీసుకుంటారా, సాగు చేసుకోమంటారా అంటూ నిలదీత
- కేంద్రం నిధులు ఇవ్వటంలేదని విమర్శించిన స్పీకర్ కోడెల


బుచ్చిపాపన్న పాలెంలో ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి


గుంటూరు సభలో మండిపడుతున్న ఎమ్మెల్యే ముస్తఫా


మేడికొండూరులో ఎమ్మెల్యే కారు అడ్డగింపు

సాక్షి, గుంటూరు

నిలదీతలు... నిరసనలు.. గొడవలు.. ఘర్షణలతో జిల్లాలో శుక్రవారం జరిగిన జన్మభూమి సభలు హోరెత్తాయి. పింఛన్లు అందక ఆశతో నడవలేకపోయినా ఓపిక తెచ్చుకుని జన్మభూమి సభల వద్దకు వచ్చి పడిగాపులు కాసిన వృద్ధుల దీన స్థితి.. స్కూల్ విద్యార్థులను తరలించి ఎండలో కింద కూర్చొబెట్టిన దారుణ సంఘటనలు జిల్లాలో అనేకం జరిగాయి. గ్రామాల్లో చివరికి టీడీపీ నేతలు సైతం అధికారులను నిలదీస్తున్న పరిస్థితి చూస్తుంటే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

గుంటూరు వల్లూరివారితోటలో..

గుంటూరు నగరంలోని వల్లూరివారితోటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫొటోలు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారంటూ టీడీపీ నేతలు ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది.

24వ వార్డులో విద్యార్థిని ఆవేదన

నగరంలోని 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో తమను ఉంచిన అద్దె భవనంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ 9వ తరగతి చదువుతున్న బీసీ హాస్టల్ విద్యార్థిని సింధు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో కంగు తిన్న అధికారులు సమస్యలు చెప్పేది ఇక్కడ కాదంటూ విద్యార్థినిని అక్కడి నుంచి తీసుకెళ్లారు.

కేంద్రం నిధులు ఇవ్వటంలేదన్న కోడెల

నరసరావుపేట పట్టణంలోని 15, 16, 17 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభలో కోడెల మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదని, మాటల్లో తప్ప చేతల్లో చూపించడం లేదని వ్యాఖ్యానించారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న కోడెల : ఎమ్మెల్యే గోపిరెడ్డి

రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెంలో జరిగిన జన్మభూమి సభలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈగ్రామం తన స్వగ్రామం కావడంతో గ్రామాభివృద్ధిని కోడెల అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తుళ్లూరులో గ్రామస్తుల నిలదీత

తుళ్లూరు మండలం ఉద్దండరాయనిపాలెం, రాయపూడి గ్రామంలో జరిగిన జన్మభూమి సభల్లో లంక భూములను రాజధాని నిర్మాణానికి తీసుకుంటారా, లేక సాగుకు అనుమతిస్తారా అంటూ గ్రామస్తులు అధికారులను నిలదీసినప్పటికీ ఎలాంటి సమాధానం చెప్పకుండా దాటవేశారు.

గుంటూరులో ఎమ్మెల్యే ముస్తఫా ఆగ్రహం

గుంటూరు నగరంలో గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకే దిక్కులేదని, అభివృద్ధి పనుల్లో సైతం నాణ్యత లేకుండా చేస్తున్నారంటూ నాలుగోడివిజన్‌లో జరిగిన జన్మభూమి సభలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా మండిపడ్డారు.

వేమూరులో గ్రామస్తుల ఆగ్రహం

వేమూరు మండలం బలిజేపల్లిలో మరుగుదొడ్లు నిర్మించుకున్నవారికి బిల్లులు ఇవ్వకుండా తిప్పుతున్నారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. బాపట్ల మండలం మురకొండపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గ్రామంలో రేషన్ బియ్యం ఏడాదిగా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారంటూ మాచవరం మండలం మల్లవోలు గ్రామంలో జరిగిన జన్మభూమి సభకు హాజరైన వర్ల రామయ్య ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు.

కారంపూడిలో సభను అడ్డుకున్న టీడీపీలోని ఓ వర్గం

కారంపూడి మండలం వేపకంపల్లిలో జరిగిన జన్మభూమి సభను టీడీపీలోని ఓ వర్గం అడ్డుకున్నారు. గ్రామానికి వచ్చే రహదారి అధ్వానంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదంటూ గంటపాటు సభను జరుగకుండా అడ్డుకున్నారు.

పొగడ్తలు తగ్గించాలన్న ఎంపీపీ

జన్మభూమి వేదికపై పొగడ్తలు తగ్గించి ప్రజా సమస్యలను ప్రస్తావించాలని, ఇది పార్టీసమావేశం కాదంటూ తాడేపల్లి ఎంపీపీ కత్తిక రాజ్యలక్ష్మి అధికార పార్టీనేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీనిపై మండల టీడీపీ నేత గొడవకు దిగడంతో గ్రామస్తులు అతనిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో అక్కడి నుంచి జారుకున్నాడు.

మేడికొండూరులో ఎమ్మెల్యే కారు అడ్డగింపు

మేడికొండూరు మండలం సిరిపురంలో ఈద్గా సమస్య తేల్చాలంటూ జన్మభూమి సభకు హాజరైన ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ కారును ముస్లింలు అడ్డగించారు. సర్వేయర్ తమకు చెందిన 10 సెంట్ల భూమిని కొలతల్లో మాయ చేసి వేరేవారికి అప్పగించారంటూ మల్లికార్జునరావు నిరసన తెలిపారు.

పెదకాకాని మండలంలో సభ రసాభాస

పెదకాకాని మండలం కొప్పురావూరు గ్రామంలో నీరు–చెట్టు కార్యక్రమంలో రూ. 70 లక్షల మట్టిని అమ్ముకున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేతలు అధికారులకు వినతి పత్రం ఇస్తున్న సమయంలో టీడీపీ నేతలు గొడవకు దిగడంతో రసాబాసగా మారింది.

అధికారులను నిలదీసిన రాయపూడి గ్రామస్తులు


జన్మభూమి లో ఆధికారులకు వినతి పత్రాన్ని అందిస్తున్న రైతు మల్లెల హరీంద్రనాథ్ చౌదరి

రాయపూడి(తుళ్లూరురూరల్): గ్రామాల్లో వాగులు, కాలువలను పూడ్చడం, గ్రామస్థుల ఇళ్లను తొలగించడమా అభివృద్ధి అంటే అని రాయపూడి గ్రామ ప్రజలు జన్మభూమి అధికారులను నిలదీశారు. శుక్రవారం తుళ్లూరు మండలం రాయపూడి, ఉద్దండ్రాయునిపాలెం గ్రామాలలో ఎంపీడీవో, తహసీల్దార్ మోహనరావు, పూర్ణచంద్రరావుల అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయపూడి గ్రామంలో జరిగిన సదస్సులో స్థానికంగా జరిగిన ప్రభుత్వ అభివృద్ధి పనుల గురించి ఆయా విభాగాల అధికారులు వివరించారు. సీఆర్‌డీఏ చేపట్టిన కార్యక్రమాలను వివరించాల్సి ఉండగా స్థానికులు మాట్లాడుతూ ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏంటో చూపాలని ప్రజాప్రతినిధులను నిలదీశారు. రోడ్ల పేరుతో తరతరాలుగా వస్తున్న పూర్వీకుల ఇళ్లను తొలగిస్తున్నారని, లేఅవుట్ల పేరుతో అత్యంత ప్రమాదకరమైన పాలవాగును పూర్తిగా పూడ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను వినతిపత్రం రూపంలో అధికారులకు అందించారు.

షాడోలతో జన్మభూమి- మా ఊరు


మాట్లాడుతున్న పోతనకట్టవారిపాలెం సర్పంచ్ భర్త సుందరయ్య

పిట్టలవానిపాలెం: షాడోలతో జన్మభూమి సభలను నిర్వహిస్తున్నారు. ఇందుకు పోతనకట్టవారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఐదోవిడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం వేదికైంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి ఎనుముల కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బీవీ సులోచన, ఆమె భర్త బీవీ నారాయణ, సర్పంచి భర్త ఎనుముల సుందరయ్య తమ ప్రసంగాల్లో ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచెత్తారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, డ్వాక్రా మహిళ పిల్లలకు స్కాలర్ షిప్‌ల ఉత్తర్వుల నకళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వి. సుజాత, మండల ప్రత్యేకాధికారిణి ఉషారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, వెలుగు ఏపీఎం సుజాత, ఆర్‌ఐ స్వప్న, వీఆర్వో సుభాని, గ్రామ కార్యదర్శి వైపీఏపీ ఆంజనేయప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాష, జలవనరుల శాఖ ఏఈ పవన్‌కుమార్, గృహనిర్మాణ శాఖ ఏఈ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రైవేటు బ్యాంకర్లు పద్ధతి మార్చుకోవాలి

నగరంపాలెం (గుంటూరు): సంక్షేమ రుణాల మంజూరులో పద్ధతి మార్చుకోకపోతే కలెక్టర్‌గా, మేజిస్ట్రేట్‌గా చేయాల్సింది చేస్తామని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోనశశిధర్ ప్రైవేటు బ్యాంకర్లును ఘాటుగా హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాల్‌లో సంక్షేమశాఖలకు బ్యాంకులింకేజీ రుణాలపై జాయింట్ కలెక్టర్ క్రితికా శుక్లా, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనూరాధతో కలిసి కలెక్టర్ బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాది పథకం రుణాలు ప్రైవేటు బ్యాంకులకు ఇచ్చిన తక్కువ టార్గెట్‌లను సైతం అందించలేకపోతున్నారన్నారు. బ్యాంకు అధికారులు అంటే మంచి అభిప్రాయం ఉందని కానీ కలెక్టర్‌కు సైతం తప్పుడు సమాధానాలు చెబుతూ గౌరవం పోగొట్టుకుంటున్నారన్నారు. బ్యాంకర్లను ఇబ్బంది పెట్టడం మా ఉద్ధేశం కాదని ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందించటమే కలెక్టర్‌గా నా బాధ్యత అన్నారు. యాక్సిస్, ఐసీఐసీఐ, ధనలక్ష్మీ బ్యాంకు, సీటి యునియన్ బ్యాంక్, ఐడీబీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులు రుణాల మంజూరు జాప్యంపై చెబుతున్న కారణాలపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి మావూరు ముగింపు సభ సందర్భఃగాగా 11వ తేదీన మేగా గ్రౌండ్ మేళా నాటికి 2017–18 రుణాలు నూరుశాతం లబ్ధిదారులకు అందించాలన్నారు. నగర పరిధిలో ఎక్కడ ఉన్నవారికైన బ్యాంకర్లు కచ్చితంగా రుణాలు ఇవ్వాల్సిందేనన్నారు. స్టేట్‌బ్యాంకులో అధిక సంఖ్యలో ధరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని అదనపు సిబ్బందినైన నియమించి వెంటనే వెరిఫికేషన్ చేయించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని సంక్షేమ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయించే బాధ్యత ఉపాసెల్‌లోని సివోలు, పర్యవేక్షిస్తున్న డిప్యూటీ కమిషనర్‌దే అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశిధర్, పక్కన జేసీ కృతికా శుక్లా, కమిషనర్ అనురాధ తదితరులు

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

Main Sponsor
విజయ్ డిజిటల్
సమర్పిస్తున్నాం

Supported by విజేత Fresh Healthy Living

Powered by Options the new face of smart phones

ఈ పేజీలో నిర్దేశించిన షాపులలో కొనుగోలు చేయండి.
లక్కీడ్రా కూపన్ పొందండి.. లక్షాధికారి కండి...
మరియు మరెన్నో కన్సలేషన్ బహుమతులు పొందండి

1వ సాక్షి పండుగ సంబరాలు
డిసెంబర్ 24-2017 నుండి జనవరి 07-2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి వస్తోంది.

సాక్షి పండుగ సంబరాలు గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్, వైజాగ్ మరియు విజయవాడ నగరాలలో ఘన విజయం సాధిస్తూ... ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం గుంటూరులో అతి పెద్ద షాపింగ్ ఫెస్టివల్‌ని **విజయ్ డిజిటల్** వారి సౌజన్యంతో **సాక్షి** మీ కోసం తెస్తుంది. ఈ పండుగ సంబరాలలో మీరు పాలుపంచుకుని మీ కస్టమర్లకు పండుగ ఆనందాన్ని కలుగ జేయండి.

పండుగ సంబరాల కాలంలో ఈ క్రింద సూచించిన షాపులలో షాపింగ్ చేసి ప్రతిరోజూ వారు అందించే లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులతో పాటు 15 రోజులు రోజూకో **లక్ష నగదు బహుమతి** కూడా గెలుచుకునే అద్వితీయ అవకాశాన్ని పొందండి.



Co-Sponsors
సరిపూడి SUZUKI గుంటూరు

హోల్‌సేల్ & రిటైల్ ఫ్యాబ్రిక్ స్టోర్ మూర్తి ఫ్యాషన్స్ లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.

CORPORATE VENTURES THE NEW ERA IN DEVELOPMENT A UNIT OF CORPORATE ASSOCIATES Door No. 6-10-2/1, 10/3, Arundelpet, Guntur - 2 ☎ 0863-6552444, 8101010168, 8101010169 www.corporateassociates.in

ISO 9001 : 2015 ఠాగూర్ మోడరన్ రా రైస్ మిల్ అమరావతి రోడ్, గుంటూరు ✆223 6299, 235 4092, 929 999 3492

GIFT Sponsors: XXX సంస్కారవంతమైన వాష్ | Smart Life Fitness Equipment & Cycles | CELKON Mobiles | TWILLS | Sree Balaji GHEE SWEETS గుంటూరు | WHITE HOUSE FASHION FOR MEN | Radio Partner RED FM 93.5

గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.

సాక్షి పండుగ సంబరాలు
12వ రోజు డ్రా విజేతలు
వేదిక : సరిపూడి సుజుకి, ఏసి కాలేజ్ కాంపౌండ్, గుంటూరు

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	070008	షేక్ ఖాజా	కార్పోరేట్ వెంచర్స్
మొదటి కన్సలేషన్	067004	సాయి సిద్ధార్థ కన్‌స్ట్రక్షన్స్	విజయ్ డిజిటల్
రెండవ కన్సలేషన్	069980	యం. శ్రీనివాసరెడ్డి	విజయ్ డిజిటల్
మూడవ కన్సలేషన్	069483	యం. వెంకటరెడ్డి	విజయ్ డిజిటల్
నాల్గొవ కన్సలేషన్	029517	షక్రేష్	ఆప్షన్స్ మొబైల్స్
ఐదవ కన్సలేషన్	068341	టి. సుబ్బారావు	విజయ్ డిజిటల్

సాక్షి పండుగ సంబరాలు
13వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక : Options మొబైల్ షోరూమ్ 4/9 బ్రాడీపేట, ప్రణవం ప్లాజా, గుంటూరు



సాక్షి పండుగ సంబరాల ప్రకటనల కొరకు సంప్రదించండి.
సెల్ : 9912220746,9912220356



నేడు రెండు గ్రామాల్లో రచ్చబండ పల్లెనిద్ర

కర్లపాలెం: మన ఇంటికీ మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి కొత్తనందాయపాలెం, పాతనందాయపాలెం గ్రామాల్లో పర్యటిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి తెలిపారు. ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే కోన వెళ్లి గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటారని పేర్కొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి రాత్రికి పల్లెనిద్ర చేస్తారని సీతారామిరెడ్డి తెలిపారు.

గుణాత్మక విద్యను అందించాలి: ఎంఈవో



అల్లూరు(పిట్టలవానిపాలెం): విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని ఎంఈవో వి. వెంకటేశ్వరావు తెలిపారు. మండలంలోని అల్లూరు శివారు రెడ్లపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆనందలహరి అభ్యసనా కార్యక్రమాన్ని ఎంపీపీ బీవీ సులోచన, గ్రామ సర్పంచిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 1,2 తరగతులకు ట్యాబ్‌ల ద్వారా విద్యాబోధన నిర్వహించాలని తెలిపారు. ఈ విధానంలో చిన్నారులకు విద్యాబోధన సులభతరమవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి బడుగు ప్రకాశరావు, రమణ, చినబాబు, ఎల్. చక్రపాణి తదితరులు ఉన్నారు.

విద్యార్థుల వెతలు!



జన్మభూమి గ్రామసభ ర్యాలీలో పాల్గొన్న ఎంవీరాజుపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు



జన్మభూమి ర్యాలీలో పాల్గొన్న కర్లపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

కర్లపాలెం: ప్రభుత్వ కార్యక్రమాలకు, పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులను తరలిస్తున్నారు. దీనిపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి ఏదో ఒక పథకం పేరుతో విద్యార్థులతో ర్యాలీలు నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. పరీక్షల సమయం దగ్గరపడుతుండడంతో అటు విద్యార్థుల్లోనూ తీవ్ర ఆందోళన నెలకొంది. బహిరంగ సభలకు వెళ్లిన విద్యార్థినులు సరైన మరుగుదొడ్ల వసతులు లేక నరకమనుభవిస్తున్నారు. ఎండలో గంటలకొద్దీ నాయకులు ఇచ్చే ఉపన్యాసాలు వినలేక.. విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన ఘటనలు ఉన్నాయి. తమను ఈ దుస్థితి నుంచి బయటపడేయాలని విద్యార్థులు కోరుతున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల అభిప్రాయాలు వారి మాటల్లోనే..

చదువులకు విఘాతమే



గ్రామసభలకు విద్యార్థులను తీసుకువెళ్లి ర్యాలీలు నిర్వహించటం వలన విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుంది. మరో మూడు నెలల్లో 7, 10 విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో విద్యార్థులను ర్యాలీలకు తీసుకువెళ్లటం సరైనది కాదు. ఇలా చేయటం వల్ల వారి భవిష్యత్ పాడవుతుంది.

– శ్రీనివాసరెడ్డి, దుండివారిపాలెం

రోడ్డు భద్రత బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



రోడ్డు సేఫ్టీ బిల్లును రాజ్యసభలో ఆమోదించ వద్దంటూ నిరసన చేపట్టిన సీఐటీయూ నాయకులు

బాపట్ల: రోడ్డు భద్రత బిల్లు పేరుతో డ్రైవర్లపై కఠిన శిక్షలు అమలు చేయటానికే కేంద్ర ప్రభుత్వం యత్నిస్తుందని సీఐటీయూ బాపట్ల డివిజన్ సహాయ కార్యదర్శి ఉయ్యూరు శ్రీనివాసరావు విమర్శించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో భద్రతా బిల్లుకు వ్యతిరేకంగా పురవీధుల్లో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా స్థానిక పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వుయ్యూరు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రత పేరుతో మోటారు వాహన చట్టంలో సవరణలు చేసి, డ్రైవర్లపై కఠిన శిక్షలు విధించాలని చూస్తోందని తెలిపారు. వాహనాల పెరుగుదలకు అనుగుణంగా రోడ్ల విస్తరణ, అభివృద్ధి జరగలేదని, రకరకాల పన్నులు, జరిమానాలు, విపరీతంగా టోల్‌ట్యాక్సులు పెంచి వాహన యజమానులను, కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయన్నారు. రవాణా కార్పొరేట్లకు అప్పించడమే ఈ బిల్లు లక్ష్యంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మరుప్రోలు వెంకటరెడ్డి, కుంచాల శ్రీనివాసరెడ్డి, ఎం.అశోక్, బోయిన వెంకటేశ్వర్లు, యేమినేని శ్రీనివాసరావు, పి.హరిప్రసాద్, కె.వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు నాగరాజు

కర్లపాలెం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కర్లపాలెం సర్పంచ్ బొద్దులూరి విజయ చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం విద్యా వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఉచితంగా బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబురెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

సర్పంచి కత్తి వీణాంబ



ముత్తాయపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులు

బాపట్లటౌన్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సర్పంచి కత్తి వీణాంబ తెలిపారు. మండలంలోని ముత్తాయపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు చింతా జాన్‌వెస్లీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్డి లేని మహిళ సమాజంలో అవమానాలకు గురికావాల్సి వస్తుందన్నారు. రోడ్లపై చెత్తా,చెదారం నిల్వలు పేరుకుపోవడం వలన అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. అవగాహన ర్యాలీలో పంచాయతీ కార్యదర్శి పిట్టు శ్రీనివాసులరెడ్డి, గ్రామస్తులు వల్లు తిరుపతయ్య, చేబ్రోలు శ్రీరామాంజనేయులు, కేసని సాంబశివరావు, పమిడిబోయిన కూనయ్య, పమిడిబోయిన హరిబాబు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి

పిట్టలవానిపాలెం: మండలంలోని రెండు గ్రామాల్లో శనివారం జన్మభూమి– మాఊరు ఐదో విడత కార్యక్రమం జరుగుతుందని ఇన్‌చార్జ్ ఎంపీడీవో గణేష్‌బాబు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మంతెనవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, భవనంవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి

కర్లపాలెం: మండలంలోని యాజలి గ్రామంలో ఎంపీడీవో శరత్‌బాబు ఆధ్వర్యంలో, పెదపులుగువారిపాలెం గ్రామంలో తహసీల్దార్ ఎన్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి మాఊరు గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో శరత్‌బాబు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఉదయం 9.30లకు ప్రారంభమయ్యే గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకుంటారని ఆయన చెప్పారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల	
ఒక్క క్షణం	అలంకార్
వివేకం	అన్నపూర్ణ
హలో	శ్రీనివాస
ఖాజీపాలెం	
ఎంసీఏ	విజయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
పిట్టవానిపాలెం	
ఇంద్రసేన	వెంక్రటామా పిక్చర్ ప్యాలెస్
కర్లపాలెం	
అడ్వెంచర్	తిరుమల వెంకటేశ్వర

జన్మభూమి సభలతో ఒరిగిందేంటి..?

- రెండేళ్లయినా బీమా సొమ్ము ఇవ్వలేదు
- కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగాం
- సభలో ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు



మురుకుంటపాడు జన్మభూమి-మా ఊరు సభలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

బాపట్ల: ''ఏమండి సభలు...సమావేశాలు పెట్టినప్పుడే మేము గుర్తొస్తామా...మా సమస్యల పరిష్కారం కోసం మీ కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగినప్పటికీ కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇదేమని అడిగితే ఒకరిపై మరోకరు చెప్పుకుంటూ మమ్ములు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు'' అంటూ మురుకుంటపాడు గ్రామానికి చెందిన పి. కృపాభాగ్యం అధికారులను ప్రశ్నించారు. మండలంలోని మురుకుంటపాడు గ్రామంలో శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతుండగా కృపాభాగ్యం కలుగజేసుకొని తన భర్త 2016 లో చనిపోతే అప్పటి నుంచి రావాల్సిన బీమాసొమ్ము అందజేయాలని కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదని వాపోయింది. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కూచిపూడి రత్నరాజు మాట్లాడుతూ తన పొలానికి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో అడంగల్‌లో తన పేరు మార్చేందుకు కార్యాలయాల చుట్టూ తిరిగినా కాలయాపన చేస్తున్నారే తప్ప...పనిచేసిందేమి లేదని మొరపెట్టుకున్నాడు. దీనిపై స్పందించిన తహశీల్దార్ టి. వల్లయ్య సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

చంద్రన్న కానుకల పంపిణీ

పిట్టువారిపాలెం(పిట్టలవానిపాలెం): అర్హులైనవారికి ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేసేందుకే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల ప్రత్యేకాధికారిణి ఉషారాణి తెలిపారు. మండలంలోని పిట్టువారిపాలెం గ్రామంలో సర్పంచ్ పిట్టువిష్ణువర్ధనరెడ్డి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె పలువురు లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. తొలుత మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు పిట్టు సాంబశివమ్మ, సాయిబాబురెడ్డి, తహశీల్దార్ చిన్నం సధారాణి, ఎంఈవో వి. వెంకటేశ్వరరావు, పీఆర్ ఏఈ మోహనరావు, ఏవో లోకేశ్వరి,ఆరోగ్య సూపర్‌వైజర్ నరసింహారావు,వెంకటరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ,నరసింహారెడ్డి,రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

టీడీపీ వాళ్లకే సంక్షేమ పథకాలా?

అధికారులను నిలదీసిన పలువురు గ్రామస్తులు



బోలాయపాలెం సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్

కర్లపాలెం: సంక్షేమ పథకాలు టీడీపీకి చెందిన వారికే అమలవుతున్నాయిని పలువురు గ్రామస్తులు జన్మభూమి సభలో ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో శుక్రవారం పేరలి, బోలాయపాలెం గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 100 అర్జీలు అందాయి. పేరలి గ్రామంలో సర్పంచి కాగిత ఝాన్సీరాణి అధ్యక్షతన ఎంపీడీవో పీడీఎస్ శరత్‌బాబు టీమ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ హాజరై సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడా వెంకటరత్నం, సర్పంచ్ ఝాన్సీరాణి, జన్మభూమి కమిటీ సభ్యులు నక్కల వెంకటస్వామి, బుల్లయ్య, మండల ప్రత్యేక అధికారి ఏవీయస్ శాస్త్రి, కార్యదర్శి రవికృష్ణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోలాయపాలెం గ్రామంలో...

బోలాయపాలెం గ్రామంలో సర్పంచి కారంకి పద్మ అధ్యక్షతన తహసీల్దార్ ఎన్‌వి ప్రసాద్ టీమ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి గ్రామసభకు రేషన్ కార్డుల కోసం 11, పింఛన్ల కోసం 5, సీసీ రోడ్డు కోసం ఒక అర్జీ వచ్చాయి.కార్యక్రమంలో ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఏఎంసీ చైర్మన్ పెనుమెత్స ఆంజనేయరాజు, జన్మభూమి కమిటీ సభ్యుడు నక్కల వెంకటస్వామి, ఎంపీటీసీ సభ్యురాలు డి.వెంకటేశ్వరమ్మ, కార్యదర్శి సాంబశివరావు, పలు శాఖల అధికారులు డ్వాక్రా మహిళలు అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



బాపట్లటౌన్: సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు తానికొండ దయాబాబు తెలిపారు. ప్రమాదాలు జరిగి ప్రస్తుతం చికిత్స పొందుతున్న బాధితులకు శుక్రవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తానికొండ దయాబాబు మాట్లాడుతూ పట్టణానికి చెందిన శ్రీనివాసుల శాంతకుమారి కు రూ. 30 వేలు, వక్కలగడ్డ భావన్నారాయణకు రూ. 20 వేలు, కారుమూరి శ్రీనివాసరావు కు రూ. 1.02 లక్షలు, గొలపల రామచంద్రరావు రూ. 70,200, ఆవులమంద పుష్పాలు రూ. 30 వేలు చొప్పున అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు తోట నారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధర్నా కరపత్రాల విడుదల



ధర్నాల కరపత్రాలను విడుదల చేస్తున్న ఎన్జీవో సంఘం నాయకులు

బాపట్ల: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఉద్యోగ సంఘాలు చేపట్టే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఏపీ ఎన్జీవో సంఘం బాపట్ల అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోంలో ఈనెల 9వతేదీన తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టబోవు ధర్నాల కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ మేరకు 9వతేదీన ఉదయం 10గంటల నుంచి 2గంటలకు తాలూకా ఆఫీసుల వద్ద ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. కరపత్రాలను విడుదల చేసిన వారిలో ఎం.సురేష్, గాజుల ప్రేమ్‌కుమార్, జి.ఇస్సాక్, తాతయ్య, రాజశేఖర్, ప్రసాద్, పి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు చింతాయపాలెం విద్యార్థులు



గణతంత్ర వేడుకల పేరేడ్‌లో పాల్గొనేందుకు ఎంపికైన గైడ్స్ విద్యార్థులు

చింతాయపాలెం(కర్లపాలెం): రాష్ట్ర రాజధాని అమరావతిలో ఈనెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ పేరేడ్‌లో పాల్గొనేందుకు తమ కళాశాల గైడ్ విద్యార్థులు ఏడుగురు ఎంపిక య్యారని చింతాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.శ్రీనివాసరావు తెలిపారు. పేరేడ్‌కు ఎంపికైన విద్యార్థులు జి. తేజస్విని, పి.వసుంధర, సీహెచ్ నాగజ్యోతి, ఎ.శివనందిని, యు.మేర్సీరాణి, టి.లక్ష్మీ త్రివేణి, ఎన్.నందినీలను పాఠశాలలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఇటీవల గుంటూరులోని మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచి తమ విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన చెప్పారు. ఈసందర్భంగా గైడ్స్ ఇన్‌చార్జ్ బి.ఇందిరాదేవిని, ట్రైనర్ యు.సింధు ప్రశాంతిని ఉపాధ్యాయులు అభినందించారు.

న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ

కర్లపాలెం: విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని ఎంఈవో టీవీ మనోరంజని తెలిపారు. భార్గవి హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆమె పాల్గొని క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మనోరంజని మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావంతో చదివి మంచి ఫలితాలు సాధించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, హెచ్‌ఎం బి.లక్ష్మీ, డైరక్టర్ పీవీ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవులకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించాలి

అఖిల భారత యాదవ మహాసభ బాపట్ల అధ్యక్షుడు అంకిపల్లి సాంబయ్య



బాపట్లటౌన్: దేశంలో అధికశాతం ఉన్న యాదవులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాల్లో అధిక ప్రాధాన్యం కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు అంకిపల్లి సాంబయ్య తెలిపారు. పట్టణంలోని యాదవ సంఘాల సమైఖ్య కమిటీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అంకిపల్లి సాంబయ్య మాట్లాడుతూ దేశంలో యాదవ కులస్తులు 23.4 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 16.8 శాతంగా ఉన్నారన్నారు. రాజకీయపార్టీలు స్వార్థం కోసం యాదవులను కేవలం ఓటు కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారన్నారు. నేటికీ కూడా యాదవులు కులవృత్తిని నమ్ముకొని కఠిక పేదరికాన్ని అనుభవిస్తున్నారన్నారు. యాదవుల అభ్యున్నతికోసం రూ. 10 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటుచేసి యాదవులను అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గవిని సుధాకర్‌బాబు, అఖిలభారత యాదవసంఘం జిల్లా నాయకులు ముద్దులకోటయ్య, హరిప్రసాద్, వెంకట్రావు యాదవ్ పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణసేవ–ఖాళీలేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

జీజీహెచ్ వైద్యసేవలు

10వ నంబర్ గది – ఫిట్స్, నరముల జబ్బులు
20వ నంబర్ గది – మూత్ర పిండాల వ్యాధులు
26వ నంబర్ గది – యూరాలజీ
15వ నంబర్ గది – జీర్ణ కోశ వ్యాధులు
24వ నంబర్ గది – రక్తపరీక్షలు
4వ నంబర్ గది – ఎక్సరే పరీక్షలు
12వ నంబర్ గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నంబర్ గది – ఓపీ (ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు). డాక్టర్ ఆళ్లగోపాలకృష్ణ గోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పాదిలప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్ (కొత్త బిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు (బైపాస్ సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు చేస్తారు.

శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 8.15 గంటలకు, సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (గరుడ) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 46 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 40 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలకు, సీట్లు 41 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలకు, సీట్లు 27 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలకు, సీట్లు 33 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 35 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ) రాత్రి 10.15 గంటలు, సీట్లు 32 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

సాగునీటి సమాచారం

దుగ్గిరాల: కష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు సీతానగరం వద్ద శుక్రవారం 1016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 523, తర్పుకాల్వకు 85, బ్యాంక్‌కెనాల్‌కు 100, నిజాంపట్నం కాల్వకు 41 క్యూసెక్కులు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం శుక్రవారం 539.00 అడుగుల వద్ద ఉంది. ఇది 186.2490 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,394 ఎడమకాలువకు 7,299, ఎస్ఎల్‌బీసీకి 2,146, లౌసెస్ 121 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 18,960 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయంకు వచ్చే ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం 869.40 అడుగుల వద్ద ఉంది. ఇది 139.2915 టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో శుక్రవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.450, గరిష్ట ధర రూ.700, మోడల్ ధర రూ.600 పలికింది.

పసుపు ధరలు

దుగ్గిరాల: యార్డులో గురువారం 395 బస్తాలు పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.1111, గరిష్ట ధర రూ.6758, మోడల్ ధర రూ.6785, పలికింది. కాయ కనిష్ట ధర రూ.3621, గరిష్ట ధర రూ.6785, మోడల్ ధర రూ.6785 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	09	సొర	8, 13
వంకాయ	14, 20	పొట్ల	18,20
బెండ	23	పెద్ద చిక్కుళ్లు	30, 46
మిర్చి	23, 26	చామ	35
కాకర	28, 38	కంద	30
బీర	30	బీట్‌రూట్	24
క్యాలీఫ్లవర్	15, 20	కీర	17
క్యాబేజి	15	ఫ్రెంచిబీన్స్	35
క్యారెట్	45	క్యాప్సికం	45
దొండ	20, 27	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,12
ఉల్లిపాయలు	42, 46	చిలగడ దుంప	20, 28
గోరుచిక్కుళ్లు	26	పండుమిర్చి	35
దోస	23		

–కొరిటెపాటు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	:	172
చికెన్ స్కిన్‌లెస్	:	182

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.93

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
30.0°/16.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం



మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఉకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

ఇద్దరు నేరస్తుల అరెస్టు

– 8 కేసుల్లో బంగారం, వెండి వస్తువులు స్వాధీనం

గుంటూరు: తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడిన పాత నేరస్తుడితో పాటు అతనికి సహకరించిన మరో నేరస్తుడిని కూడా గుంటూరు రూరల్ సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 8 కేసుల్లో రూ 2.50 లక్షల విలువ చేసే బంగారు, వెండి వస్తువులతోపాటు టీవీ, పట్టు చీరెలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని క్రైమ్స్ అదనపు ఎస్పీ కార్యాలయంలో ఎం.వెంకటేశ్వర్లు శుక్రవారం వివరాలు వెల్లడించారు. యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామానికి చెందిన బత్తుల సాంబశివరావు 2009 నుంచి గుంటూరు, ప్రకాశం జిల్లాలో 13 కేసుల్లో చోరీలకు పాల్పడి గతంలో పలుమార్లు జైలు శిక్షలు అనుభవించాడు. గతేడాది ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలో 8 చోట్ల చోరీలకు పాల్పడ్డాడు. ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి మధుతో పరిచయం చేసుకొని అతనిని కూడా ఓ ఇంట్లో చోరీ చేసేందుకు పరోక్షంగా ఉపయోగించుకున్నాడు. ఈ నెల 4న ఇద్దరు నిందితులు నరసరావుపేట బైపాస్ రోడ్డులో ఉన్నట్లు సమచారం అందుకొని వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరాలకు పాల్పడినట్లు అంగీకరించడంతో వారి వద్ద ఉన్న రూ 2.50 లక్షల విలువచేసే బంగారు, వెండి వస్తువలతోపాటు ఎల్ఈడీ టీవీ, పట్టు చీరెలను స్వాధీనం చేసుకున్నారు.

ప్లాన్ చేసి.. ఉసురు తీసి..



నిందితులను అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ కె.నాగేశ్వరరావు, రూరల్ సీఐ యు.శోభన్‌బాబు

- సైనైడ్‌తో భర్తను చంపిన భార్య
- అక్క భర్తతో వివాహేతర సంబంధం
- అడ్డుగా ఉన్నాడనే హత మార్చింది
- డీఎస్పీ వెల్లడి

చిలకలూరిపేటరూరల్: వివాహేతర సంబంధం బయట పడకుండా భర్తను అడ్డు తొలగించుకుందామనే ఉద్దేశంతో సోదరి భర్తతో కలిసి వ్యూహాత్మకంగా హత్య చేసిన కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు చెప్పారు. డీఎస్పీ, రూరల్ సీఐ యు.శోభన్‌బాబుతో కలిసి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిరంగిపురం మండలం పొనుగుపాడుకు చెందిన నల్లబోతు వీరయ్య కుమారుడు నరేంద్ర (27) ఆంధ్రాషుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. 2013లో అదే గ్రామానికి చెందిన మేనమామ కుమార్తె శ్రీవిద్యతో వివాహం అయింది. శ్రీవిద్యకు వివాహానికి ముందుగానే సోదరి భర్త అయిన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి వీరయ్య చౌదరి అలియాస్ వాసు, వీరాంజనేయులకు వివాహేతర సంబంధం ఉంది. వివాహానంతరం శ్రీవిద్య అక్రమ సంబంధం కలిగి ఉన్న అక్క భర్త అయిన వీరయ్య చౌదరితో మాట్లాడుకోవటానికి, కలుసుకునేందుకు ఆటంకంగా మారింది. శ్రీవిద్య తన భర్తను అడ్డుతొలగించుకునేందుకు అక్క భర్త అయిన వీరయ్య చౌదరి, ప్రకాశం జిల్లా మార్టూరు మండలం వలపర్ల గ్రామానికి చెందిన గుంజి బాలరాజు, ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన పూజల చౌడయ్యలతో కలిసి ముందస్తుగా పథకం సిద్ధం చేశారన్నారు. గత డిసెంబర్ 19న కారులో శ్రీవిద్య భర్త అయిన నరేంద్రతో పాటు నిందుతులతో కలిసి ప్రయాణించారన్నారు. గుంటూరు – కర్నూలు రోడ్డులోని కొత్తపాలెం దాటిన అనంతరం మార్కాపురం రోడ్డులో సైనేడ్ కలిపిన మద్యం తాగించారన్నారు. మరణించిన అనంతరం మృతదేహాన్ని నాదెండ్ల మండలంలోని సాతులూరు గ్రామ పరిధిలోని పొనుగుపాడు కాలువ గట్టుపై పడేసి వెళ్లారన్నారు. రూరల్ సీఐ యు.శోభన్‌బాబు దర్యాప్తు చేశారన్నారు. నిందితులు నరసరావుపేటలో ఉన్నట్లు సమాచారం తెలుసుకుని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కేసులో మృతుడి భార్య శ్రీవిద్య అరెస్ట్ కావాల్సి ఉందన్నారు. ఈ కేసు దర్యాప్తులో సీఐతోపాటు నాదెండ్ల ఎస్ఐ కె.చంద్రశేఖర్, పిఎస్ఐ ఎస్.రామాంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్స్ బాబూరావు, ఇసాక్, కానిస్టేబుల్స్ తిరుపతిరావు,కోటేశ్వరరావు, వెంకట్రావు, శశికుమార్, బెనర్జీ, తిరుపతమ్మ, హోంగార్డులు ఇస్రాయేలు, చిన్నబ్బాయి, ఆలీ, ఆశీర్వాదం కృషి చేశారని వీరిని అభినందించారు.

నిందితులను పట్టించిన చెప్పు.. బండి తాళాలు

హత్య జరిగిన ప్రదేశంలో రూరల్ సీఐ పరిశీలించి సంఘటనా స్థలంలో మృతుడికి చెందిన ఒకటే చెప్పు ఉండటంతో పాటు ప్యాంటు జేబులో ద్విచక్ర వాహనం తాళం ఉన్నా సమీపంలో బండి కనిపించక పోవటంతో అనుమానాస్పద మృతిని, హత్యగా భావించి ప్రత్యేకంగా దర్యాప్తు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి భర్తను భార్య ఆధ్వర్యంలోనే హత్య చేయించినట్లు నిర్ధారించారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రత్నస్వామి, కింద కూర్చొన్న నిందితుడు

గుంటూరు: ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నిందితుడిని అర్బన్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.2లక్షల విలువ చేసే నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రత్నస్వామి శుక్రవారం వివరాలు వెల్లడించారు. పెద్ద కాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన అంబటి హరిబాబు 20 రోజుల క్రితం గుంటూరులోని మంగళదాసు నగర్‌లో చోరీ చేసిన పల్సర్ వాహనాన్ని మాయాబజార్‌లో విక్రయించేందుకు ఆ ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్నారు. వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా గతంలో అర్బన్ జిల్లా పరిధిలో చోరీ చేసిన మరో మూడు వాహనాల వివరాలు తెలపడంతో వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. నాలుగు వాహనాల విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని వివరించారు.

పోలీస్ స్టేషన్‌లో యువకుని ఆత్మహత్య

– చికిత్స పొందుతూ మృతి
– తెనాలి ఆర్డీవో నరసింహులు విచారణ



మృతుని బంధువులతో మాట్లాడుతున్న నరసింహులు

రేపల్లె: పోలీస్ స్టేషన్‌లో ఉరిపోసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై బాపట్ల డీఎస్పీ డి.గంగాధరం కేసు నమోదు చేయగా శుక్రవారం తెనాలి ఆర్డీవో నరసింహులు కేసు విచారణ నిర్వహించారు. పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బాత్‌రూమ్‌లో శ్రీనివాసరావు గురువారం రాత్రి ఉరిపోసుకున్న ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని మృతదేహాన్ని పరిశీలించి మృతుని తల్లితండ్రులు యరగళ్ల సుబ్బారావు, వెంకటేశ్వరమ్మ, మృతుని సోదరుడు గోపికృష్ణలతో పాటు మృతుని బంధులను విచారించారు. తహసీల్దార్ ఎస్వీ రమణకుమారి తదితరులున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా రూరల్ ఎస్పీ

పట్టణ పోలీసు స్టేషన్‌లో యువకుడు మృతి చెందిన సంఘటనపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ అప్పలనాయుడు గురువారం అర్ధరాత్రి హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శ్రీనివాసరావు ఆత్మహత్యకు పాల్పడిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం బాపట్ల డీఎస్పీ డి.గంగాధరం, సీఐలు పెంచలరెడ్డి, వీరాంజనేయులు, ఎసైలతో పరిస్థితిపై సమీక్షించారు.

రైల్వేస్టేషన్‌లో నేరపరిశోధన మాక్ డ్రిల్

ఎస్వీఎన్‌కాలని: గుంటూరు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఉదయం జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసు బలగాలతోపాటు, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది రైళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రయాణీకులతో చర్చించారు. ఇదంతా చూస్తూ ఇతర ప్రయాణికులు, సిబ్బంది స్టేషన్‌లో ఏ జరిగిందనే సందేహంలో కొట్టుమిట్టాడారు. పోలీసులు రైలు ప్రయాణికుల భద్రత దిశగా ప్రత్యేక మాక్‌డ్రిల్‌ను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ప్రయాణికులకు దొంగతనాలు జరిగే విధానం, చోరీల ఎత్తులు ఇతర అంశాలపై మైక్‌ద్వారా అనౌన్స్‌మెంట్ కల్పించారు. ఒకటి, రెండు ప్లాట్‌ఫాంలపై రెక్కి నిర్వహించి డాగ్‌స్క్వాడ్ ద్వారా సోదాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జీఆర్పీ డీఎస్పీ అజయ్‌ప్రసాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అలహరి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రైలులో చోరీల నియంత్రణ, నేరాల రేటు తగ్గించేందుకు గుంటూరు రైల్వే పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైలు ప్రయాణికులు సమస్యలను 182 ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు.

రెండు ఆర్టీసీ బస్సులు ఢీ

- 15 మంది ప్రయాణికులకు గాయాలు

ఫిరంగిపురం: రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో 15 మందికి గాయాలైన సంఘటన మండలంలోని వేములూరిపాడులో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నర్సరావుపేట నుంచి గుంటూరు వెళ్తున్న పల్లెవెలుగు బస్సు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వేములూరిపాడు గ్రామంలోని శివాలయం సెంటరులో ఆగింది. దాని వెనుకనే నర్సరావుపేట నుంచి గుంటూరు వెళ్తున్న నాన్‌స్టాప్ బస్సు పక్కగా రావడంతో ఎదురుగా గుంటూరు నుంచి వినుకొండ వెళ్తున్న బస్సు వచ్చింది. రెండు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ సంఘటనలో రెండు బస్సుల్లోని ప్రయాణికులు 15 మందికి గాయాలు, మరికొందరికి స్వల్పగాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు జీజీహెచ్‌లో చికిత్స

గుంటూరు ఈస్ట్: వినుకొండకు చెందిన షేక్ మస్తాన్‌వలీ ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వినుకొండ – విజయవాడ బస్సు నడుపుతూ వేములూరుపాడు సెంటర్‌కు చేరుకోగానే అద్దె ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మస్తాన్ వలీ గాయపడ్డాడు. స్థానికులు అతనిని108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించారు.



నరసరావుపేట ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలింపు

నరసరావుపేట టౌన్: బస్సు ప్రమాదంలో గాయపడిన ఆరుగురిని శుక్రవారం ఏరియా వైద్యశాలకు తరలించారు. కాకినాడకు చెందిన మల్లాది సత్యనారాయణ ఆయన భార్య రమణ వారి మనుమరాలు సంధ్యతోపాటు రాజస్తాన్‌కు చెందిన భాగిలాల్, గుంటూరుకు చెందిన బోదనపాటి ప్రకాశమ్మ, ప్రకాశం జిల్లా ఉమ్మడివరం గ్రామానికి చెందిన నక్కా అంజయ్యలకు గాయాలైయ్యాయి. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు.

కోడి పందేలు వేస్తే కేసులు పెడతాం

– గురజాల డీఎస్పీ ప్రసాద్ హెచ్చరిక

కారంపూడి: సంక్రాంతికి కోడి పందేలు వేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గురజాల డీఎస్పీ కేవీఎన్వీ ప్రసాద్ హెచ్చరించారు. కారంపూడిలో డీఎస్పీ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ ఎవరైనా పందెం కోళ్లను పెంచినా, వాటిని తీసుకొచ్చినా కేసులు పెడతామని, అవసరమైతే రౌడీషీట్లు కూడా తెరుస్తామన్నారు. పండుగకు బంధువుల ఇళ్లకు వెళ్లే వారు స్థానిక ఎస్ఐలకు సమాచారం అందివ్వాలని, దీనివల్ల నిఘా పెడతారన్నారు. ఏపీ పబ్లిక్ సెక్యూరిటీ యాక్టు ప్రకారం వాణిజ్య, ఇతర అన్ని రకాల వ్యాపార సంస్థలు సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. 15, 20 రోజుల స్టోరేజి ఉండేవిధంగా చూచుకోవాలని, సీసీ కెమెరాలు పెట్టుకోకపోతే ఫైన్ విధిస్తామన్నారు.



పూదోట వర్ణాలు.. హరివింటి అందాలు



కనకాంబరం తోట

యడ్లపాడు: పూలు అందాన్ని పోతపోసుకుంటాయి.. రెప్పవాల్చనీయకుండా కనువిందు చేస్తాయి.. ప్రకృతి రమణీయతకు నిలువుటద్దంగా నిలుస్తాయి.. పూల నవ్వులు పురుషుల హృదయాల్ని కవ్విస్తాయి. మకరందంతో తుమ్మెదలను కట్టిపడేస్తాయి. పూల పరిమళాలు సృష్టికర్తనే మెప్పిస్తాయి. వాటిని ఆస్వాదించని వారుండరు. అందుకే ఈ ప్రపంచంలో ఓ ప్రత్యేక స్థానం ఉంది. దివిలోనైనా, భువిలోనైనా.. అలంకరణకైనా, శుభాసుభ కార్యాలకైనా ఈ పూలే కీలకం. కొండవీడు గిరి దుర్గంలో అలాంటి పూల వనాలే చూపరులను ఆకట్టుకుంటున్నాయి. బంతి, చామంతి, మల్లే, కనకాంబరం తోటలతో ప్రస్తుతం ఆ ప్రాంతమంతా విరాజిల్లుతోంది.

సమైక్యత చాటేందుకే శాంతి ర్యాలీ

- గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే ముస్తఫా
- వివిధ సంఘాల నాయకులతో కలిసి భారీ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే ముస్తఫా, ముస్లిం, పలు సంఘాల నాయకులు

లక్ష్మీపురం(గుంటూరు): రాజమండ్రి లాలాచెరువు మసీదులో మౌజన్‌ను అతికిరాతకంగా హతమార్చి, పవిత్ర మసీదును అపవిత్రం చేసి దేశంలో మతకలోలాలు సృష్టించాలని చేస్తున్న విద్రోహశక్తులకు తామంతా ఒక్కటే అని తెలపడానికి శాంతి ర్యాలీ నిర్వహిస్తునట్లు గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా అన్నారు. శుక్రవారం నగరంలో ముస్లిం పెద్దలు, ముస్లిం ప్రజలతో కలిసి నిర్వహించిన శాంతి ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోజన్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుట్రపూరితంగా విద్వేషాలు సృష్టించాలని కొందరు చూస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలీ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల వారు సోదరభావంతో మెలగాలన్నారు. కుట్రలను తిప్పి కొట్టేందుకు ఈ శాంతి ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. హత్యలు, కుట్రలు పునరావృతం చూడాల్సిన బాధ్యతే ప్రభుత్వానిదేన్నారు. మంగళగిరికి చెందిన శ్రీవెంకటేశ్వర స్వామిజీ మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యంగా ఉన్నారని, విద్రోహ శక్తుల ఆగడాలను అరికట్టాల్సి ఉందన్నారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, వెల్ఫేర్ ఫండ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మొహమ్మద్ జాహెద్, బషీర్ అహ్మద్ మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా దేశ సమైక్యత కోసం పోరాడిన సమరయోధుల అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. అనంతరం డీఆర్వో నాగబాబుకు వినతిపత్రం అందజేశారు. హిందూ కళాశాల ముఫ్తీ బాసీత్ చేశారు. ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యావంతులు, సంఘాల నేతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా వైఎస్సార్ సీపీ

సత్యం కుటుంబ సభ్యులకు వై.ఎస్.జగన్ పరామర్శ



వై.ఎస్.జగన్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న రత్నకుమారి, పక్కన కావటి, నాయకులు

అచ్చంపేట: 'మీ కుటుంబానికి వైఎస్సార్ కాంగెస్ పార్టీ అండగా ఉంటుంది. సత్యం వంటి మంచి వ్యక్తిని పోగొట్టుకోవడం దురదృష్టకరం. మీకు ఏ అవసరం వచ్చినా కావటి మనోహర్‌నాయుడు అందుబాటులో ఉంటారు. నేను స్వయంగా వచ్చి మిమ్మల్ని పలుకరించలేకపోయినందుకు చింతిస్తున్నాను..' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గుండెపోటుతో మృతిచెందిన పార్టీ మండల కన్వీనర్ సందెపోగు సత్యం భార్య రత్నకుమారి, కుమార్తె సుష్మను ఫోన్‌లో పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు ఆయన స్వయంగా కావటికి ఫోన్ చేసి మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కావటి వెంట పార్టీ పెదకూరపాడు మండల కన్వీనర్ బెల్లంకొండ మీరయ్య, జిల్లా పార్టీ నాయకులు గుత్తికొండ అంజిరెడ్డి, క్రోసూరు ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల నేతలు చల్లగరిగ బాబు, అంబటి నారాయణ, అనుముల సాంబిరెడ్డి, తుమ్మా మర్రెడ్డి, గుడేటి శ్యాంసన్, చిల్కా వెంకట్రావు, తుడుం ఇమ్మానియేలు, దావీదు, రోశయ్య, బాలస్వామి తదితరులు ఉన్నారు.

కాలు దువ్విన గుంటూరు గిత్తలు

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



ఎడ్లు తోలుతున్న జెడ్పీ చైర్మన్ జానీమూన్ తదితరులు

ప్రత్తిపాడు: నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడాప్రాంగణంలో గింజుపల్లి పెదబాపయ్యచౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీలు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. పోటీల్లో గుంటూరు గిత్తలు సత్తా చాటాయి. జిల్లాలోని పెదకాకాని మండలం కొప్పురావూరుకి చెందిన తోట శ్రీనివాసరావు గిత్తలు 3550 అడుగులు లాగి ప్రథమ, కృష్ణా జిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంకకు చెందిన కోనేరు నిరూప్‌బాబు గిత్తలు 3052 అడుగులు లాగి ద్వితీయ, కృష్ణా జిల్లా విజయవాడ గుణదలకు చెందిన ఇందిర ఫుడ్స్ గిత్తలు 3027.08 అడుగులు లాగి తృతీయ, వైఎస్సార్ కడప జిల్లా రాజుపాలెం మండలం వెలివెల్లికి చెందిన కసునూరి హుసేన్‌మీరా గిత్తలు 2881.1 అడుగులు లాగి నాలుగో స్థానం, కృష్ణా జిల్లా మొవ్వ గ్రామానికి చెందిన తాతినేని పిచ్చేశ్వరరావు గిత్తలు 2605 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి.

సబ్ జూనియర్స్ విభాగంలో..

సబ్ జూనియర్స్ విభాగంలో కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన కోయ జగన్‌మోహన్‌రావు గిత్తలు 3863 అడుగులు లాగి ప్రథమ, గుంటూరు జిల్లా మాచవరం మండలం కొత్తపాలెంకి చెందిన యామని మోహన్‌శ్రీ గిత్తలు 3772.10 అడుగులు లాగి ద్వితీయ, గుంటూరు జిల్లాలోని నాదెండ్లకు చెందిన నల్లమోతు హేమంత్‌కుమార్ గిత్తలు 3513 అడుగులు లాగి తృతీయ, ప్రకాశం జిల్లా ఇంకొల్లుకు చెందిన జూవాది సుధాకర్ గిత్తలు 2750 అడుగులు లాగి నాలుగో స్థానం, గుంటూరు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన ఖరీదు శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన గొట్టిముక్కల రాంబాబు జత 2474 అడుగులు లాగి ఐదోస్థానాన్ని దక్కించుకున్నాయి. విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ జానీమూన్ బహుమతులను అందజేశారు.

24 గంటలు విద్యుత్ సరఫరాకు కృషి

ట్రాన్స్‌కో సీఎండీ విజయానంద్



మాట్లాడుతున్న ట్రాన్స్‌కో సీఎండీ విజయానంద్

తెనాలిటౌన్: జిల్లాలో 24 గంటలు విద్యుత్ సరఫరా ఇచ్చేందుకుగాను గుంటూరులో 10 ఎకరాల స్థలంలో 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ విజయానంద్ తెలిపారు. చెంచుపేటలోని డివిజనల్ విద్యుత్‌శాఖ కార్యాలయం సమీపంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. సబ్‌స్టేషన్‌లో అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా గురించి తెలుసుకుని పలు సూచనలు చేశారు. గుంటూరులో ఏప్రిల్ నాటికి సబ్‌స్టేషన్ పూర్తయితే వేసవిలో విద్యుత్ కొరత ఉండదన్నారు. ఆయన వెంట చీఫ్ ఇంజినీర్ ప్రవీణ్‌కుమార్, సూపరింటెండెంట్ ఇంజినీర్ జయభారతరావు, డీఈ మురళీకృష్ణయాదవ్, ఏడీఈ విశ్వేశ్వరప్రసాద్ తదితరులు ఉన్నారు.


పుస్తక మహోత్సవంపై అభిమానంతో..



పుస్తకాన్ని ఆసక్తిగా చదువుతున్న చిన్నారి


కాసేపు ఆటవిడుపు

అనువాద సంగమం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ఉత్తమ సాహిత్యాన్ని పాఠకులకు చేరువ చేసేందుకు 'పీకాక్ క్లాసిక్స్' నడుంబిగించింది. జాతీయ, అంతర్జాతీయ భాషల్లో వివిధ దేశాల్లో ఉత్తమంగా నిలిచిన రచనలను తెలుగులోకి అనువదించి ప్రచురిస్తున్న పీకాక్ క్లాసిక్స్ పదేళ్లలో అద్భుతమైన గ్రంథాలను పాఠకులకు చేరువ చేసింది. వివిధ భాషల్లోని ఉత్తమ రచనలను ఎంపిక చేయడమే కాకుండా వాటిని అనువదించి సాహితీప్రియులకు అందించేందుకు ఆ సంస్థ సంపాదకుడు గాంధీ నిత్యం పాటుపడుతూనే ఉన్నారు. ఇప్పటివరకు కేవలం 100 పుస్తకాలే ప్రచురించినా, అన్నీ ఆణిముత్యాలే అనే ప్రసంశలు లభించాయి. ఆధునిక కాలంలో అత్యుత్తమ శ్రేణి తాత్వికుడు ఎమాన్యుయల్ కాంట్, కమ్యూనిస్టు ప్రవక్తలు మార్క్స్, ఎంగెల్స్, రచనలు ఈ స్టాల్‌లో లభిస్తున్నాయి. మహారచయితలుగా పేరొందిన గోర్కీ, షేక్స్‌పియర్ సాహిత్యం కూడా ఈ స్టాల్‌లో అందుబాటులో ఉన్నాయి. డార్విన్, గెలీలియో, జగదీష్ చంద్రబోస్, వాస్కోడిగామా, కొలంబస్, శ్రీనివాసన్ రామానుజన్ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలు ఇక్కడ లభిస్తున్నాయి. భారతీయ తత్వశాస్త్రం, కాళిదాసు నాటకాలు, జాతక కథలు, పోతన భాగవతం, వాల్మీకి రామాయణం వంటి గ్రంథాలు అందుబాటు ధరల్లో ఉన్నాయి. ఇలియడ్ వంటి రచనలు ఈ స్టాల్‌కు అదనపు ఆకర్షణ. కాలంకథ, కాలబిలాలు–పిల్ల విశ్వాలు వంటి గ్రంథాలు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి.

పీకాక్.. స్టాల్ నంబరు 92

విభిన్న సాహిత్యాలకు చెందిన గ్రంథాలు

సాధారణంగా ఒక్కో పబ్లిషర్ ఒకరకమైన సాహిత్యాన్ని మాత్రమే ప్రోత్సహిస్తూ ప్రచురిస్తూ ఉంటాడు. పీకాక్ క్లాసిక్స్ సంస్థ మంచి సాహిత్యం, విలువలు కలిగిన సాహిత్యం అనే భావన కలిగి ఉన్న అన్నింటినీ తెలుగులోకి అనువదిస్తుంది.

బాలసాహిత్యంలోనూ చక్కని రచనలు

పీకాక్ క్లాసిక్స్ సంస్థ బాలల సాహిత్యానికి కూడా పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా బాలల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచే లక్ష్యంతో వారి మేధస్సుకు పదునుపెట్టేలా పలు రచనలను అందుబాటులో తెచ్చింది. వేమన ద్విభాషా శతకం, జర్మన్ జానపద కథలు, ముల్లానస్రుద్దీన్ కథలు, అస్కార్ వైల్డ్ కథలు, జంగిల్‌బుక్, పంచతంత్రం, ముగ్గురు బొండాంగాళ్లు, జానపద కథామృతం, చిట్టిరాజా, బంగారుదీవి, సీగల్స్ వంటి పుస్తకాలు ఈ స్టాల్‌లో చిన్నారులను ఆకట్టుకుంటున్నాయి.



30 శాతం రాయితీ

సాధారణంగా పబ్లిషర్ పంపిణీదారులకు ప్రత్యేకంగా రాయితీని ఇవ్వటం జరుగుతుంది. ఈ ఏడాది వంద పుస్తకాల మైలురాయిని దాటిన సందర్భంగా పాఠకులకు 30 శాతం రాయితీ ఇవ్వాలని ఈ సంస్థ నిర్ణయించింది. ఈ స్టాల్‌లో పుస్తకాల ప్రారంభ ధర రూ.24 నుంచి లభిస్తోంది. మంచి సాహిత్యం తక్కువ ధరలో అందిస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నారు.

ఉత్తమ సాహిత్యాన్ని అందిస్తున్నాం



అంతర్జాతీయంగా ఉత్తమంగా అనిపించిన సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించాం. కేవలం ఒకే విధమైన సాహిత్యమే కాకుండా అన్ని వర్గాలకు అవసరమైన సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం తపిస్తున్నాం. ఆంగ్లమైనా, ఇతర అంతర్జాతీయ భాషలైనా సాహిత్యం బాగుంటే దానిని తెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆ క్రమంలో వంద పుస్తకాలను పాఠకులకు మా సంస్థ ద్వారా అందించాం. సాహిత్యంలో క్లాసిక్స్‌గా పేర్కొనే పుస్తకాలు మా స్టాల్స్‌లో లభిస్తాయి.

– ఏ.గాంధీ, సంపాదకుడు

సామాజిక అంశాల సమాహారమే కథ

విజయవాడ కల్చరల్: సామాజిక అంశాల సమాహారమే కథ అని విఖ్యాత కథకుడు మధురాంతకం నరేంద్ర అన్నారు. నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీవీ సాహిత్య వేదికపై కథ అంశంగా సాహిత్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కథకులు, భాషావేత్త తిరుపతికి చెందిన మధురాంతకం నరేంద్ర కథ అంశంగా కీలకోపన్యాసం చేశారు. కథ తెలుగువారి జీవితంలో భాగమన్నారు. కథలపై ఇతర భాషల ప్రభావం ఉన్నా తన ఉనికిని కాపాడుకుంటూ వస్తూనే ఉందన్నారు. (కథా నిర్మాణంలో నూతన ధోరణులు–నూతన ప్రయోగాలు) అంశంగా మహ్మద్ ఖదీర్‌బాబు, (సామాజిక అంశాల ప్రతిఫలనం తెలుగు కథ)పై పెనుగొండ లక్ష్మీనారాయణ, (గ్రామీణ నేపథ్యం–కథ)పై కాట్రగడ్డ దయానంద్, (ఆధునిక స్త్రీ పాత్రలు)పై కుప్పిలి పద్మ ప్రసంగించారు. రచయిత్రి మణి వడ్లమాని రచించిన వాత్సల్య గోదావరి పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.

జ్యోతిష్యశాస్త్ర స్టాల్ సందర్శన



విజయవాడ కల్చరల్: జ్యోతిష్య శాస్త్రవేత్త అచ్చిరెడ్డి రచించిన పుస్తకాల స్టాల్‌ను శుక్రవారం జిల్లా పూర్వ కలెక్టర్ ప్రభాకరరెడ్డి సందర్శించారు. పలు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పుస్తక మహోత్సవాల ప్రతినిధి బాబ్జీ మాట్లాడుతూ అచ్చిరెడ్డి జ్యోతిష్యశాస్త్రంలో పరిశోధన చేశారని, 400 పుస్తకాలకు పైగా రచించారన్నారు. వాస్తు శాస్త్రం, సంఖ్యా శాస్త్రానికి సంబంధిన పుస్తకాలను రచించారని వివరించారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 3 గంటలకు 'నవ్వుల పందిరి' తెలుగు సాహిత్యంలో హాస్యం కార్యక్రమం సీవీ సాహిత్యవేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పుస్తకాల ఆవిష్కరణ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు జీవీ రత్నాకర్ పుస్తకావిష్కరణ అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6.30 గంటలకు విద్యార్థుల ఆత్మహత్యలపై సదస్సు అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై జరుగుతుంది.

– వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

ఒకే కుటుంబం నుంచి నలుగురుపైగా సాహితీవేత్తలు రావడం అరుదు. అదీ కథా సాహిత్యంలో అయితే మరీ విచిత్రం. ఏడుకు పైగా కథా సంపుటాలు, అంతకుమించిన పరిశోధనలు, తెలుగు ఆంగ్ల సాహిత్యంలో అపరిమిత పరిజ్ఞానంతో పాటు వృత్తిరీత్యా భావకుడు, ప్రవృత్తిరీత్యా కథకుడు, అధ్యాపకుడు. ఆయనే విఖ్యాత కథకుడు మధురాంతకం నరేంద్ర. స్వరాజ్యమైదానంలోని పుస్తక మహోత్సవంలో జరుగుతున్న సాహిత్య సభలో కీలక ఉపన్యాసం ఇవ్వడానికి తిరుపతి నుంచి వచ్చారు. కథా సాహిత్యం అంశంగా శుక్రవారం ఆయన 'సాక్షి'తో కొద్దిసేపు ముచ్చటించారు.

– విజయవాడ కల్చరల్

ఘర్షణ ఉన్నచోటే కథ ఉంటుంది

విఖ్యాత కథకుడు మధురాంతకం నరేంద్ర


అతిథితో కాసేపు

సాక్షి : మిమ్మల్ని ప్రభావితం చేసిన కథకులు

నరేంద్ర : శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, బుచ్చిబాబు, రాచకొండ విశ్వనాథశాస్త్రి నన్ను ప్రభావితం చేశారు. మా తండ్రి మధురాంతకం రాజారాం ప్రభావం కూడా నాపై ఉంది. కథకు సంబంధించి అక్షరాభ్యాసం జరిగింది ఆయన వద్దే. బెంగాలీ రచయితలు, శరత్, రవీంద్ర కవీంద్ర, ఆంగ్ల కథకులు చహోవ్, రష్యన్ కథకులు టాల్‌స్టాయ్ కథల ప్రభావం నాపై ఉంది.

సాక్షి : కథా ప్రయాణంలో వాదాల వివాదం ప్రభావం ఎంత?

నరేంద్ర : కథా ప్రయాణం సాఫీగా జరుగుతున్న ప్రారంభ దశలో స్త్రీవాదం, దళితవాదంతో పాటు ఇతర వాదాల ప్రభావం బాగా ఉండేది. అప్పుడు చాలా మంచి కథలు వచ్చేవి. వాదాలు వికృతరూపం దాల్చినపుడు కథా గమనం కుంటుపడింది. కథానిక మూలాల ఉనికి గురించి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

సాక్షి : కథ ఎలా పుడుతుంది?

నరేంద్ర : ఘర్షణ ఉన్నచోట కథకు బీజం పడుతుంది. బాధలు, కన్నీళ్లు, కష్టాలు, సామాన్యుడి సమస్యలు, దోపిడీలు, దగాకోరుతనం ఉన్నచోట కథకు కావాల్సిన ముడివస్తువు లభిస్తుంది.

సాక్షి : గతంలో కథలు విస్తృతంగా వచ్చేవి. ఇప్పుడు అంతగా రాకపోవడానికి కారణం.

నరేంద్ర : అందుకు తగిన వాతావరణం లేకపోవటం కారణం కావచ్చు. మిగతా ప్రాంతాలతో పోలిస్తే కోస్తా ఆంధ్రాలో కథలు తక్కువ సంఖ్యలో వస్తున్నాయి. పత్రికల సంఖ్య కూడా తక్కువైపోయింది. చాలామంది కథకులు సంపుటాలుగా వేసుకుంటున్నారు.

సాక్షి: వేర్పాటు ఉద్యమాన్ని (ప్రత్యేక తెలంగాణ) కథ ప్రభావితం చేసిందంటారా?

నరేంద్ర : తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని సాహిత్య ప్రక్రియలతో పాటు కథ ఉద్యమ స్ఫూర్తికి ఉపయోగపడింది. సాహిత్య ప్రయోజనం అదే.

సాక్షి : మీది కథా కుటుంబం కదా.

నరేంద్ర : అవును మా తండ్రిగారు మధురాంతకం రాజారాం. తమ్ముడు మహేంద్ర (ఇప్పుడు లేడు), నేను, అమ్మగారు కూడా కథలు రాశారు.





మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.


కదిలిన జగన్ సైన్యం


గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి


ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..




తలపాగా ఇ


నవరత్నాలు తెస్తా : అకా







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే
బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వార సత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

...నే ఉత్సాహం

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..



...లా చుట్టాలి..



...్కచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..

EDUCATION

■Free EducationinAbroad.ఇటలీలోని ప్రపంచ టాప్ యూనివర్సిటీలలో M.S & M.B.A కోర్సులకు అడ్మిషన్స్ పొందండి. 2సం॥ల కోర్సుకు 25లక్షల స్కాలర్‌షిప్‌పొందండి.9959622388,94949 42468 [G-698]

■Study in USA, AUS, CANADA 2సం॥ల మాస్టర్స్ & MBA కోర్సులకు 10 లక్షల స్కాలర్‌షిప్ పొందండి. వివరాలకు 99596 22388, 9494942468 [G-699]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆధర్శ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజ్,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326092 [G-691]

■జనవరి 18 డిగ్రీ(Dis)తో ఆంధ్రా యూనివర్శిటీ OneSitting/పూర్వవిద్యలేకుండా 2 1/2 సం॥రాల B.Sc, B.Com, BA, B.Techలను ఒకే సం॥లో ఇంటర్,10thలనుపాసేతో పొందుటకై.9346446079 [G-676338]

■ఎటువంటి విద్యార్హతలేనివారు డైరెక్టుగా 10th ఇంటర్, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc(All Groups) ITI, TTC పాస్‌గ్యారంటీ శిక్షణ. డిగ్రీ (Dis) ఆంధ్రా యూనివర్శిటీ ఒన్ సిట్టింగ్ Ph: 83741 44707 [G-676341]

SPOKEN ENGLISH

■చాలెంజ్ ఇంగ్లీషు 50 గంటలలో 50 రోజులలో మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. ప్రామాణిక 7/1 అరండల్‌పేట, గుంటూరు. Ph: 94405 39029 [G-684]

REALESTATE

FLAT FOR SALE

■గుంటూరుసిటీ గోరంట్ల హోసన్నామందిర్ దగ్గర 2BHK,3BHKఫ్లాట్స్SFT-Rs.3600లకే &గుంటూరు బస్టాండ్ నుండి 2KM దూరంలో 2BHK ఫ్లాట్స్ SFT2700లకేనోనుసౌకర్యంకలదు.9553771089 [G-676392]

■గుంటూరు విద్యానగర్ 1వ లైను Exten వైక్యా బ్యాంక్ కాలని 3వ లైన్‌లో నూతన Super లగ్జరి 3BHK 3FLATS (2112) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Ph: 77026 88899 [G-682]

■గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250Sft గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగినది. Bank లోన్ సౌకర్యం మరియు తియ్యని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ అండ్ డెవలపర్స్. Ph: 9346441024 [G-662]

■గుంటూరు కొరిటెపాడు పోస్ట్‌ఆఫీస్‌వెనుక KV రెసిడెన్సీ నందు 1080SFT-2BHK Flats అమ్మక మునకు కలవు. ఈస్ట్ ఫేసింగ్, మంచినీరు, హైక్వాలిటీ మెటీరియల్స్, కార్‌పార్కింగ్✆9441661279 [G-676347]

HOUSE FOR SALE

■గుంటూరు పట్టాభిపురంలో 400 చ॥గ॥ల ఉత్తరఫేసింగ్ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మబడును. ✆ 77990 47770 [G-2009]

LAND FOR SALE

■గుంటూరు లాం ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఎదురు 1 ఎకరం 27 సెంట్లు పొలము అమ్మబడును. సంప్ర॥ ✆8247803123 [G-676428]

PLOT FOR SALE

■గుంటూరు అమరావతిరోడ్డు మెయిన్ రోడ్‌కు దగ్గరగా అపార్ట్‌మెంట్స్ ప్రక్కన 45అ॥ గల రోడ్డు ఉత్తరం ఫేసింగ్ ఉన్న 206 చ.గ.స్థలముఅమ్మబడును ✆8247803123 [G-676427]

■ఇన్నర్‌రింగ్‌రోడ్ దగ్గర రెడ్డిపాలెం ఇళ్ళ మధ్యలో తూర్పు, దక్షిణం రోడ్లుగల 76గ॥ల స్థలము & తాడికొండ అడ్డరోడ్డులో LPNo.గల120 గ॥ల స్థలము అమ్మబడును✆7799256345,8885588617 [G-676348]

■గుంటూరు జిల్లా పిడుగురాళ్ళకు దగ్గరలో కాలనీకి అనుకూలి 200 చ॥గ॥ (4సెంట్లు) 1 లక్ష 70 వేలు మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: 9966430025 [G-676055]

SERVICES

BUSINESS OFFER

■Free& low brokerage షేర్‌ట్రేడ్‌లోఎక్కువ బ్రోకరేజ్‌తోనష్టపోతున్నారా? 3లక్షల క్లయింట్లు ఉన్న Zerodhaలో ఈక్విటీ Del free. F & O, Comodity. Rs. 20/- pt only✆8185089092 [G-676444]

■వయస్సుతో నిమిత్తం లేని ఎటువంటి పెట్టుబడి లేని బిజినెస్ చేయాలన్న ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి సువర్ణ అవకాశం. సంప్ర॥ 7989688520 [G-623]

■Golden Opportunity for Investment. Double Your Amount in 6 to 9 Months. Land Security & Agreement. 100% Safe & Secure Investment 9396773456 [G-676395]

■నిరుద్యోగులకు, గృహిణులకు, వ్యాపారులకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లకు వారం వారం అత్యధిక ఆదాయం తీసుకునే అద్భుత అవకాశం. 91002 28505, 93980 72595 [G-613649]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095 615131 [G-676396]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువు లను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699567]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర॥ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [G-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

HEALTH CARE

పెయిన్‌బామ్

■తలనొప్పి, మోకాళ్ళనొప్పులు, అన్ని రకాల కీళ్ళనొప్పులకు DEPAIN - డిపెయిన్ బామ్ సత్వర ఉపశమనం. మం.డీలర్లు కావలెను. Exp మెడికల్ రిప్ M/F కావలెను. శేషు ✆ 95532 61001 [O-617711]



ఆయుర్వేదం

■శృంగార సమస్య శీఘ్రస్ఖలనం పటుత్వం వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గుళికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

TOURS & TRAVELS

■Y.V.Sటూర్స్&ట్రావెల్స్: ఉజ్జయిని, ఓంకారేశ్వరం, అలహాబాద్, అయోధ్య, గయ, బుద్ధగయ, శ్రీవిష్ణుపాదం 10 రోజులు మాత్రమే ఆర్గనైజర్: యర్రంశెట్టి రాంబాబు. Ph: 99083 77790, 82477 59896 [G-687]

■అలహాబాద్, అయోధ్య, సీతామఢి, వింధ్యాచల, గయ,బుద్ధగయ,ధ్యానకాశీ7రోజులు & ఉజ్జయిని, కాశీ,రామేశ్వరం,మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం 15రోజులు. యర్రంశెట్టి రాంబాబు.99083 77790 [G-686]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

WANTED

■ప్రముఖ డిటర్జెంట్ పౌడర్ కంపెనీలో పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 7th-Degreeవయస్సు:18-25జీతం:10000 ఆపైన✆8008849100, 8075631981 [G-676349]

■గుంటూరు అరండల్‌పేట 10/1లోగల NSB Capital నందు వర్క్‌చేయుటకు లేడీ టెలికాలర్స్‌కావలెను.Sal:7K+Inc.Qul:10th&Above Age: 19+ ✆9110374743, 7396701373 [G-676425]

■బ్యాడ్జి నెంబర్ కలిగిన అన్నిరకాల కార్లు నడపగల కారు డ్రైవర్ కావలెను. వయస్సు:38సం॥లోపు, లాడ్జిసెంటర్, గుంటూరు✆9030244455 [G-676441]

■షోరూమ్‌లు, షాపింగ్‌మాల్స్, ఆఫీసులు LTD కంపెనీలలో10th,ఇంటర్,డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీఆఫీస్‌వర్క్✆9502620535 [G-676445]

■మెడికల్ షాపులో (గుంటూరులోని 7Hills ఫార్మసీ నందు) పనిచేయుటకు Experiance గల male/female స్టాఫ్ కావలెను. జీతం: 10000ఆపైన✆8019974567,9948126425 [G-676346]

■తెనాలిలోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువకులు కావలెను. అర్హత: MBA ఆకర్షణీయమైన జీతం వెంటనే సంప్రదించండి. 9963551960 [G-696643]

■హోమ్‌నీడ్ ప్రొడక్ట్స్ సేల్స్ చేయుటకు మండలాల వారీగా స్త్రీ/పు॥కావలెను.సొంత మండలంలోనే పని చేసుకునే అవకాశం.Evergreenఏజెన్సీస్,గుంటూరు. జీతం+ఇన్‌సెంటివ్+బోనస్+TA. Ph: 9542885185 [G-676442]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నవ్యాంధ్ర రాజధాని అమరావతి CRDA అనుమతి పొందిన ప్లాట్లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. 88975 44844 [G-72]

■బాపట్ల నందు గల PACE సంస్థ నందు పని చేయుటకు PRO's కావలెను. పిడుగురాళ్ళ- వినుకొండ వారికి ప్రాధాన్యత. Q:ఇంటర్ ఆపైన. వ: 18-30సం॥ఆకర్షణీయమైన జీతం. 9059943414 [G-676054]

■వెంకటేశ్వర జాబ్ కన్సల్టెన్సీ! Pvt/Govt జాబ్స్ కలవు. కాంట్రాక్ట్ బేసిక్ జాబ్స్ కూడా ఇప్పించగలము. అర్హత:10th-PG, Age:18-34సం.టైమింగ్స్9:30-5:30PM✆8790809895 [G-676331]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2 నెలల కోర్సులు ఉచితభోజనవసతి.అర్హత:10th ఆపైన. వయస్సు: 18-30సం॥ ప్లేస్‌మెంట్ చూపించబడును. సంప్ర: 8142282564, 8125894085 [G-676053]

■కాల్ సెంటర్‌లో కస్టమర్ కేర్ జాబ్స్ Age:19-30, Qul:ఇంటర్-PG జీతం: 9000p/m స్త్రీ/పురుషులు కావలెను. సంప్రదించండి. 97049 60166 [G-676420]

■Wanted Part/ Full Time Teachers for Ucmas Whole Brain Devp. Program (Abacus Based) SriKanth @ucmasap.com. Cont: 95505 98568 [G-522]

■మన గుంటూరులో నూతనంగా స్థాపించిన ప్రముఖ వెల్‌నెస్ సొల్యూషన్స్ నందు P/T, F/T అవకాశాలు. Q: డిగ్రీ, B.Tech, MBA, ITI etc. 95502 08490 [G-1313]

■World No.1 INC కంపెనీలో 160 దేశాలలో 2 కోట్లమంది పెట్టుబడి రిస్క్ లేకుండా జీవితం, సెక్యూరిటీఉన్నకంపెనీకోసం Any Qulification అందరికీ ఈ అవకాశం. Ph: 81253 47962 [G-1314]

■కనుమూరి హాస్పిటల్ నందు ANM నర్సింగ్ స్టాఫ్ మరియు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్ర॥ ✆ 96188 77557 [G-1901]

■హాస్టల్‌లోని వుంటూ 40 మంది పిల్లలకు వంట చేసే వంట మనిషి కావలెను. 45 సం॥లోపు వయస్సు వారు మాత్రమే అర్హులు. సంప్రదించండి. 94401 81403 [G-688]

■మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు-10, స్త్రీలు-5, టెలికాలర్స్-2, నిర్మాణ దశలో ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ అమ్ముటకు పై సిబ్బంది కావలెను. సంప్ర॥ 8367200222,9490800222 [G-615]

■చిలకలూరిపేట TVS Showroom నందు పని చేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సేల్స్ పరంగా ఇన్‌సెంటివ్. 90591 95027 [G-618194]

■ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దనే పార్ట్‌టైం పోస్టల్ కవర్ల పై అడ్రస్ వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వారం పేమెంట్స్. సంప్ర: రాజు. Ph: 99516 09949 [G-676337]

■డి.బి.ఫ్యాషన్ నందు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్ హెల్పర్స్ కావలెను. బయోడేటాతో సంప్రదించవలెను. 92460 39751. అడ్రస్ : అరండల్‌పేట, 4వలైను, మెయిన్‌రోడ్, గుంటూరు. [G-649]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరు కాకుమాను,భోయపాలెం మంగళగిరి ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్,సూపర్‌వైజర్స్, సెక్యూరిటీగార్డ్స్ స్త్రీ/పు॥లు కావలెను. 87900 88786 [G-676340]

■ప్లాస్టిక్, కాటన్,Tobaco, కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో కం॥ ఆపరేటర్స్, రిసెప్షనిస్టులు, సూ॥వైజర్స్, Accountant కలెక్షన్ బాయ్స్ Bank Jobs అ:7th-PG 96528 47439 [G-676717]

■వెంటనే కావలెను. రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ITI ఎలక్ట్రికల్ అ: 7th-PG. Ph: 79939 76590 [G-676398]

■గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంక్ నందు సూపర్ వైజర్స్, పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. సంప్ర ✆8555914339, 7799689889 [G-676343]

■గుంటూరు సిటీలోని విన్నీస్ బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటీషియన్స్ M/F కావలెను. ✆8500188841, 8500920472 [G-676721]

■పేరేచర్ల KP డిజైనర్ టైల్స్‌లో పనిచేయుటకు ఆఫీస్ ఇన్‌చార్జ్ (F) మ్యారీడ్ కావలెను. అర్హత: Tally ERP 9, అకౌంట్స్ నాలెడ్జ్, డిగ్రీ సంప్ర॥ 97013 15551, 81061 55551 [G-676718]

■AMAZON (ATES) నందు పనిచేయుటకు స్మార్ట్ ఫోన్, టూ వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్ కాల్స్ టైమింగ్స్ ఉ: 10గం॥-సా: 5గం॥వరకు✆ 76600 22028 [G-1967]

■World Biggest Career Opportunity Now in Guntur in Guntur. P/T, F/T. One Call Can Change Your Life. Any Degree P/ Fail. 7386406998, 8500119285, 9581774717 [G-1309]

■ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లొమా P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 91774 09496 [R-857699]

■పవర్‌ప్లాంట్ నందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech (ALL) Any డిగ్రీ. స్త్రీ/పు కావలెను. ఫ్రీ రూమ్, భోజనం కలదు. జీతం: 20వేలు. సంప్ర: 7036151783. [M-598533]

■అతితక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి, కొత్త రికార్డ్స్ రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. ✆ 7702965741. [T-2611]

■ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57728. [V- 306]

■గుంటూరు జిల్లాలో క్రొత్త బ్రాంచ్ ఆఫీసులో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ, యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ 9100701588, 9704142164 [T-0890796]

■రేపల్లె మరియు గుంటూరులోని ప్రముఖ థియేటర్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్ కీపింగ్ లేడీస్ & బాయ్స్ కావలెను. ✆ 9533564666, 9010317787. [B-699655]

■Idea Cellular Ltd Postpaid డిస్ట్రిబ్యూటర్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా డీలర్స్, సబ్ డీలర్స్, మా. ఎగ్జిక్యూటివ్స్, ఫ్రీ లాన్సర్స్ కావలెను. నో ఇన్వెస్ట్‌మెంట్, Only Income. ✆ 7207667207. [B-699653]

■పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పెదగొట్టిపాడులో చల్లారని ఉద్రిక్తత

- రెండు వర్గాల మధ్య సద్దు మణగని వివాదం
- శాంతి కమిటీల ఏర్పాటుకు ముందుకు రాని ఓ వర్గం
- దళిత సంఘాల నేతలు, వైకే అరెస్ట్‌లపై ఆగ్రహం
- గ్రామంలో ధర్నాకు దిగిన దళిత మహిళలు



ధర్నా చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న డీస్పీ సరిత

సాక్షి, గుంటూరు: జిల్లాలోని ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. గతేడాది డిసెంబరు 31వ తేదీ రాత్రి జరిగిన చిన్న వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. గ్రామంలో రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. అప్రమత్తమైన పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించారు. గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. జనవరి 1న దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే జిల్లా కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ ఎస్పీ సి.హెచ్.విజయారావు గ్రామానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చించి గొడవలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనలో ఓ వర్గానికి చెందిన 18 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు మరికొన్ని సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవర్గానికి చెందిన 35 మందిపై కేసులు నమోదయ్యాయి. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు గ్రామంలోకి బయటి వ్యక్తులు ఎవరూ వెళ్లకుండా పోలీసులు పహారా కాస్తున్నారు. గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో సున్నిత సమస్య జఠిలం కాకుండా చూసేందుకు రాజకీయ నాయకులు, ప్రజాసంగాలు, దళిత సంఘాలతో సహా ఎవరిని గ్రామంలోకి అనుమతించలేదు. స్థానిక ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు సైతం పత్తిపాడు మండల కేంద్రం నుంచే ఇరువర్గాలతో చర్చలు జరుపుతున్నారు. నాలుగు రోజులుగా రావెల జరుపుతున్న శాంతి చర్చలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో ఫలితాన్ని ఇవ్వడం లేదు. దీంతో తిరిగి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరుగకుండా అర్బన్ ఎస్పీ విజయారావు ప్రతిరోజూ పెదగొట్టిపాడు గ్రామానికి వెళ్లి గ్రామం మొత్తం తిరుగుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు ఇస్తున్నారు. పెదగొట్టిపాడు గ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నించిన ప్రజా, దళిత సంఘాల నేతలను పోలీసులు ఎక్కడిక్కడే అరెస్టులు చేశారు. ఇరువర్గాలతో శాంతి కమిటీలను ఏర్పాటు చేసేందుకు 1వ తేదీ నుంచి అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. శాంతి కమిటీలకు ఓ వర్గం ముందుకు వస్తున్నప్పటికీ రెండో వర్గం మాత్రం సుముఖత వ్యక్తం చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే గుంటూరు నగరంలోని కలెక్టరేట్ వద్ద పెదగొట్టిపాడు సంఘటనపై దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దళితులపై జరుగుతున్న దాడులను ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

ధర్నాకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్తత

తమను కలిసేందుకు గ్రామానికి వస్తున్న దళిత, ప్రజాసంఘాల నేతలతోపాటు న్యాయవాది వైకేను పోలీసులు అరెస్టు చేయడంపై ఆగ్రహించిన దళిత మహిళలు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ధర్నా చేశారు. దీంతో గ్రామంలో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి అదుపు తప్పకుండా గ్రామానికి అదనపు బలగాలను పంపారు. సంఘటన జరిగిన రోజు ఎస్పీ, కలెక్టర్ గ్రామానికి వచ్చినప్పుడు తమపై దాడులకు పాల్పడ్డవారిని వెంటనే అరెస్టు చేస్తామంటూ హామీ ఇచ్చారని ఇంత వరకు వారిని అరెస్టు చేయడం లేదంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీసులను భారీ ఎత్తున మోహరింప చేశారు. గుంటూరు వెస్ట్ డీఎస్పీ సరితను పంపి మహిళలతో చర్చించారు. వైకేను గ్రామానికి పిలిచి మాట్లాడించడంతో పరిస్థితి కొంత సద్దు మణిగింది.

టీడీపీలో భగ్గుమన్న విభేదాలు

పార్టీ కార్యాలయంలో నిరసన



పార్టీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నేతలు

దుగ్గిరాల: దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ నియామకం విషయంలో పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం ఇవ్వలేదని టీడీపీ మండల అధ్యక్షులు గూడూరు వెంకట్రావ్ అన్నారు. రైలుపేటలోని టీడీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి గంజి చిరంజీవి తీరును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ నియామకం విషయంలో అందరిని కూర్చొబెట్టి ఓ నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర, జిల్లా పార్టీ నేతలకు కోరినట్లు తెలిపారు. చైర్మన్ ఎంపిక విషయంలో ఏకపక్ష ధోరణితో వ్యవహరించిన చిరంజీవి తీరును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మొవ్వా చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి యేమినేని కోటేశ్వరరావు, నాయకులు కంభంపాటి క్రాంతి కుమార్, మల్లేశ్వరరావు, పుతుంబాక సాయికృష్ణ, వాసిరెడ్డి శ్రీనివాసరావు, పెందుర్తి రవికాంత్, జంపాల శివకృష్ణ, కాబోతు దేవదాసు, ఎం.వి.ఎల్ సుజాత ఉన్నారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి



మాట్లాడుతున్న జాన్‌కుమార్, ఖాశింపీరా, సురేష్‌బాబు

కొరిటెపాడు(గుంటూరు): విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ ఎస్.జాన్‌కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరులోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ సంస్థలోని 11 కాంట్రాక్టు కార్మిక సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి ఇప్పటికే యాజమాన్యానికి సమ్మె నోటీసును ఇచ్చినట్లు చెప్పారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించి సమ్మెను నివారించే చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన గుంటూరులోని సీఐటీయూ కార్యాలయంలో జరిగే కరెంటోళ్ళ పోరుబాటలో జిల్లాలోని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 9న మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసనలు, 20వ తేదీ నుంచి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కాం కాకపోతే 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. సమావేశంలో ఐక్యవేదిక నాయకులు షేక్ ఖాశింపీరా, కె.సురేష్‌బాబు, జల్లెడ రాజశేఖర్ పాల్గొన్నారు.

రేపు టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్

సత్తెనపల్లి: సంక్రాంతి పండగ సందర్భంగా బీఎన్‌ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. పట్టణంలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరుగుతాయి. పోటీల్లో ప్రథమ విజేతకు రూ.10,116లు, ద్వితీయ విజేతకు రూ.6,116లు,, తృతీయ విజేతకు రూ.4,116లు నగదు బహుమతులు, షీల్డ్‌లు అందించనున్నారు. బెస్ట్ బౌలర్, కీపర్, ఫీల్డర్ అవార్డులు కూడా ఇవ్వనున్నారు. పోటీల కోసం శనివారం డ్రాతీస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు 91825 46402, 90108 81438లో సంప్రదించాలని చెప్పారు.

రేపు బ్యాంక్ పరీక్షలకు అవగాహన సదస్సు

SAKSHI MEDIA GROUP | T.I.M.E. Triumphant Institute of Management Education Pvt. Ltd.

సాక్షి గుంటూరు: 'సాక్షి' సహకారంతో ట్రింఫాంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ టీఐఎంఈ వారు గుంటూరులో ఆదివారం బ్యాంక్ (పీవో,క్లర్క్), ఎస్ఎస్‌సీ సీజీఎల్‌ఈ, సీహెచ్ఎస్ఎల్ పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నారు. బ్యాంకింగ్‌లో ఉపాధి అవకాశాలు, పరీక్షల్లో అనుసరించాల్సిన మెలకువలు, పరీక్ష రాసే విధానం, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్‌పై అవగాహన కల్పిస్తారు. దీనిపై టీఐఎంఈ బ్యాంక్ ఎగ్జామ్స్ కోర్స్ డైరెక్టర్ మనోజ్ సేథి మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీపీఎస్, ఎస్‌బీఐ, ఎస్ఎస్‌సీ–సీజీఎల్‌ఈ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల మనసులో ఉన్న వివిధ సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సదస్సుకు హాజరయ్యేందుకు ఎటువంటి ఫీజు చెల్లించనక్కరలేదన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు www.time4education.com లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. వివరాలకు 0863–2230419 వద్దగానీ, టీఐఎంఈ వద్ద కూడా సంప్రదించవచ్చు. ఈ సదస్సుకు 'సాక్షి 'మీడియా పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోంది. మాస్టర్ మైండ్స్ క్యాంపస్, ఒడాఫోన్ స్టోర్ పైన, డి.నం. 5–37–102, మొదటి అంతస్తు, 4/14, బ్రాడిపేట, గుంటూరులో ఆదివారం ఉదయం 9.30 గంటలకు సదస్సు ప్రారంభమౌతుంది.

జిల్లా అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

గుంటూరు స్పోర్ట్స్: అండర్–10, 12 బాలబాలికల జిల్లా అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా, రేమాండ్స్ షోరూమ్ ఆధ్వర్యంలో వీటిని నిర్వహించారు. పిడుగురాళ్ళ, రేపల్లె, గుంటూరు, మనుగొడు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని అసోసియేషన్ కార్యదర్శి జి.శేషయ్య తెలిపారు. క్రీడాకారులలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు నెలవారీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ లాల్ వజీర్ పోటీలను ప్రారంభించారు.

అగ్రకుల పెద్దలకు ప్రభుత్వం కొమ్ముకాస్తుంది



ధర్నా చేస్తున్న దళిత, ప్రజా సంఘాల నేతలు

- పెదగొట్టిపాడు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి
- దళిత ప్రజా సంఘాల సంఘీభావ వేదిక డిమాండ్

గుంటూరు వెస్ట్: అగ్రవర్ణాలకు పెద్ద పీఠ వేస్తూ దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఇప్పటికైనా మారాలని వివిధ ప్రజా, దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామంలో ఇటీవల దళితులపై జరిగిన దాడులకు నిరసనగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట దళిత ప్రజా సంఘాల సంఘీభావ వేదిక, మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా దళిత నేతలు మాట్లాడుతూ సంఘటన జరిగిన నాలుగు రోజులైనా ప్రభుత్వం ఇప్పటికీ నిందుతులను అరెస్ట్ చేయలేదన్నారు. ఇదేనా ప్రభుత్వం దళితులకిచ్చే విలువ అని పేర్కొన్నారు. అంబేడ్కర్‌కు 125 అడుగుల విగ్రహం నిర్మిస్తే సరిపోదన్నారు. ప్రభుత్వం, అధికారులు పక్షపాత వైఖరితో వ్యవహరించడంవల్లే నిందితులు దర్జాగా తిరుగుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, అర్బన్ ఎస్పీలు దళిత వర్గానికి చెందినప్పటికీ వారు కూడా ప్రభుత్వ అనుకూల వైఖరే అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులను అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాల మహానాడు జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, మాల మహాసభ రాష్ట్ర కార్యదర్శి అరుణ, మాజీ శాసన సభ్యుడు షేక్‌మస్తాన్ వలి, ముస్లిం హక్కుల ఐక్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి, బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, సూరీడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఈమని చంద్రశేఖర్, డి.బి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి మేళం భాగ్యారావు, నాయీబ్రాహ్మణ జె.ఎ.సి. ఏపీ కన్వీనర్ తాటికొండ నరసింహరావు, న్యాయవాది శాంత కుమార్ పాల్గొన్నారు.

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించి నందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్ సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్

ప్రతిపదార్థం:

సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:

దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె సముత్సుకాకృతిన్

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.

కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.

హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.

ఎర్రన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.

కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.

సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసి పోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
   ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
   సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
   పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
   పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుమదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు–వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = ధీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
   1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
   2) ఇటలీ, జర్మనీ, జపాన్
   3) అమెరికా, చైనా, స్పెయిన్
   4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్
2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
   1) బీజింగ్ 2) నాన్‌కింగ్
   3) షాంఘై 4) పెకింగ్
3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
   1) నైస్ 2) టస్కనీ
   3) సార్డీనియా 4) వెనిస్
4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
   1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
   3) రక్షకుడు 4) విమోచకుడు
5. కింది వాటిలో సరైన జత ఏది?
   1) హిట్లర్ ఆత్మహత్య -1945
   2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
   3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
   4) పైవన్నీ సరైనవే
6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
   1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
   3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి
7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
   1) చైనా – బ్రిటన్
   2) జర్మనీ – ఆస్ట్రియా
   3) జపాన్ – అమెరికా
   4) ఫ్రాన్స్ – ఇటలీ
8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
   1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
   3) చూటే 4) మావో సే టుంగ్
9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
   1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
   3) వెనిస్ 4) సెవాయ్
10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
   1) బోస్నియా 2) సెర్బియా
   3) ఆస్ట్రియా 4) మొరాకో
11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
   1) పీపుల్స్ అబ్జర్వర్
   2) ఇల్ రిసార్జిమెంటో
   3) ఇస్క్రా 4) అవంతి
12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
   1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
   3) మొదటి విలియం
   4) నెపోలియన్ బోనాపార్టే
13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
   1) సరాజెవో 2) వార్సా
   3) బెర్న్ 4) జెనీవా
14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
   1) పోప్ 10వ లియో
   2) పోప్ 6వ అలెగ్జాండర్
   3) పోప్ 7వ ఫయిస్
   4) పోప్ 5వ ఫయిస్
15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
   1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
   3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్
16. ‘యుద్ధం ప్రష్యన్ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
   1) డాంటన్ 2) మిరాబూ
   3) రాబిస్పియర్ 4) లఫాయితే
17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
   1) ఎర్ర చొక్కాల దళం
   2) నల్ల చొక్కాల దళం
   3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
   4) యంగ్ ఇటలీ సంస్థ
18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
   1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
   3) దేవతల మార్గం
   4) దైవ శాపగ్రస్థ దేశం
19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
   1) 1769 ఆగస్టు 15
   2) 1779 జనవరి 26
   3) 1789 మార్చి 19
   4) 1766 అక్టోబర్ 14
20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
   1) జపాన్ 2) చైనా
   3) భారత్ 4) శ్రీలంక
21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
   1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
   2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
   3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
   4) పైవన్నీ సరైనవే
22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
   1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
   3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు
23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
   1) ప్రష్యా 2) ఇంగ్లండ్
   3) రష్యా 3) ఆస్ట్రియా
24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
   1) ఇంగ్లండ్ 2) రష్యా
   3) ఫ్రాన్స్ 4) చైనా
25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
   1) 1932 2) 1934
   3) 1936 4) 1938
26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
   1) జోసెఫ్ మాజినీ
   2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
   3) ఆటోవాన్ బిస్మార్క్
   4) మూడో నెపోలియన్
27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
   1) లెనిన్ 2) స్టాలిన్
   3) అడాల్ఫ్ హిట్లర్
   4) బెనిటో ముస్సోలినీ
28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
   1) జెనీవా 2) న్యూయార్క్
   3) బెర్లిన్ 4) మాస్కో
29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
   1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
   3) గెస్టాపో 4) ఆగ్‌పూ
30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
   1) 1918 2) 1920
   3) 1922 4) 1924
31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
   1) శ్రీలంక 2) జపాన్
   3) చైనా 4) బర్మా
32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
   1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
   3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
   4) దాస్ కాపిటల్
33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
   1) వెనిస్ 2) మిలాన్
   3) ఫ్లారెన్స్ 4) రోమ్
34. ‘కార్బోనరీ’ అంటే?
   1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
   3) బొగ్గును కాల్చేవారు
   4) యుద్ధ ఖైదీలు
35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
   1) ఇస్మత్ ఇనోను
   2) ముస్తాఫ కెమాల్ పాషా
   3) అలీ ఫతేహి ఒక్యార్
   4) జెనిటో జౌరజ్
36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
   1) 1815 2) 1817
   3) 1819 4) 1821
37. కింది వాటిలో సరైన జత ఏది?
   1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
   2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
   3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
   4) పైవన్నీ సరైనవే
38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
   1) 1941 డిసెంబర్ 7
   2) 1942 డిసెంబర్ 17
   3) 1943 ఆగస్టు 16
   4) 1944 మార్చి 19
39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
   1) సూర్యుడు, నాగలి
   2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
   4) పుల్లల మోపు, గొడ్డలి
40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
   1) మాజినీ 2) గారీబాల్డీ
   3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ
41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
   1) 1900 2) 1902
   3) 1904 4) 1906
42. కింది వాటిలో సరైన జత ఏది?
   1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
   2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
   3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
   4) పైవన్నీ సరైనవే
43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
   1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
   3) షాట్ 4) వాన్‌రూన్
44. ‘మెయిజీ’ అంటే?
   1) విజ్ఞతతో వ్యవహరించడం
   2) నియంతృత్వ పాలన
   3) పెద్ద భూస్వామ్య వర్గం
   4) దైవలోక చక్రవర్తి
45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
   1) జపాన్ 2) చైనా
   3) ఆస్ట్రియా 4) ప్రష్యా
46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
   1) 1862 2) 1864
   3) 1866 4) 1868
47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
   1) మొదటి విలియం
   2) 16వ లూయి 3) ముత్సుహిటో
   4) నెపోలియన్ బోనాపార్టే
48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
   1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
   3) డెన్మార్క్, ఆస్ట్రియా
   4) ఫ్రాన్స్, ఆస్ట్రియా
49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
   1) జర్మనీ 2) టర్కీ
   3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్
50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
   1) పోలాండ్ 2) డెన్మార్క్
   3) రష్యా 4) ఆస్ట్రియా
51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
   1) 1914-1918 2) 1915-1918
   3) 1914-1917 4) 1914-1924
52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
   1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
   3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం
53. ‘పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
   1) జర్మనీ 2) ఇటలీ
   3) ఆస్ట్రియా 4) రష్యా
54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
   1) కైరో 2) అంకారా
   3) గాల్లిపోలి 4) టోక్యో
55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
   1) జెరోమ్ 2) టాలీరాండ్
   3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్
56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
   1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
   3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం
57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
   1) శాసనోల్లంఘనోద్యమం
   2) సహాయ నిరాకరణోద్యమం
   3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
   4) క్విట్ ఇండియా ఉద్యమం
58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
   1) పూయీ 2) షియోవాంగ్టీ
   3) యువాన్ 4) ముత్సుహిటో
59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
   1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
   3) జనరల్ మెకార్థర్
   4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

కొడుకు హింస తాళలేక ఠాణాను ఆశ్రయించిన వృద్ధుడు

- పెన్షన్ డబ్బుల కోసమే వేధింపులు
- మద్యం తాగి మిత్రుడితో కలిసి చితకబాదిన వైనం



వృద్ధుడు సుబ్బారావు

గుంటూరుఈస్ట్: కన్న కొడుకు కొట్టి ఇంటిలో నుంచి గెంటివేయడంతో కట్టు బట్టలు ఓ సంచిలో కుక్కుకుని అరండల్ పేట పోలీసులను ఆశ్రయించాడు ఓ వృద్ధుడు. గతంలోనూ ఆస్తులు తీసుకోవడంతో పాటు కన్నతండ్రికి ముద్ద కూడా పెట్టకుండా పెన్షన్ కూడా ఇచ్చేయమని వేధింపులకు గురిచేయడంతో గత సెప్టెంబర్‌లో ఓ సారి ఆ వృద్ధుడు ఎస్పీని ఆశ్రయించాడు. మందు కొట్టి మరో మిత్రుని వెంటబెట్టుకుని వచ్చి గొడ్డును బాదినట్టు బాదడంతో వృద్ధుడు గత్యంతరం లేక పోలీస్‌స్టేషన్‌కు చేరాడు. బాధితుడు పొడగరి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు వెంగళరావు నగర్ 5వ లైనుకు చెందిన సుబ్బారావు మొదట ఆర్మీలోను, అనంతరం రైల్వేలోనూ ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాడు. ఆయనకు కుమారుడు శోభన్‌బాబు, కుమార్తె ఉన్నారు. గత జూలైలో సుబ్బారావు భార్య సరోజిని మృతి చెందింది. దీంతో శోభన్ బాబు ఇంటి, పొలం డాక్యుమెంట్లు తన వద్దే ఉంచుకుని తండ్రి పెన్షన్ కూడా ఇవ్వమని కుమారుడు తరచూ హింసించేవాడు. మద్యం తాగి వచ్చి పైశాచికంగా కొట్టేవాడు. గతేడాది సెప్టెంబర్‌లో సుబ్బారావు ఎస్పీని ఆశ్రయించగా, ఎస్పీ డీఎస్పీ ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి ఇల్లు, పొలం డాక్యుమెంట్‌లు సుబ్బారావుకు ఇప్పించారు. పైఅంతస్తులో కుమారుడు, కింద అంతస్తులో తండ్రి ఉండేటట్టు ఒప్పందం చేసి పంపారు. సుబ్బారావు రెండు నెలలు కుమార్తె వద్దే ఉండి 20 రోజుల నుంచి ఒప్పందం ప్రకారం తనకు కేటాయించిన కింది పోర్షన్‌లో నివాసం ఉంటున్నాడు. అప్పటి నుంచి శోభన్ బాబు మద్యం తాగి వచ్చి తండ్రిని దుర్భాషలాడ సాగాడు. శుక్రవారం మరో మిత్రుడితో కలిసి మద్యం తాగి వచ్చి సుబ్బారావును కొట్టడంతో పాటు డాక్యుమెంట్ల కోసం బీరువా పగుల కొట్టేందుకు విఫలయత్నం చేశాడు.దెబ్బలకు తాళలేక సుబ్బారావు చేతి సంచిలో కొన్ని బట్టలు సర్దుకుని కన్నీరు మున్నీరవుతూ అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీశాడు. తనకు ప్రాణ హాని ఉందని కుమారుడి నుంచి రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను వేడుకున్నాడు.

నేడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై సమావేశం

నెహ్రూనగర్(గుంటూరు): దళిత గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలుపై చర్చించి, కార్యాచరణ రూపొందించేందుకు శనివారం బ్రాడీపేటలోని మహిమ గార్డెన్స్‌లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్‌సీ) రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో చట్టం అమలులోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపులు, చేసిన ఖర్చులపై రూపొందించిన అధ్యయన నివేదికను విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు హాజరవుతారని తెలిపారు.

- ప్రముఖ సాహిత్యకారుడు, చిత్రకారుడు సంజీవదేవ్ కుమారుడే మహేంద్రదేవ్
- ఆర్థిక పరమైన అంశాల్లో దిట్ట
- అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు
- తాజాగా భారత ఆర్థిక సంఘం (ఐఈఏ) చైర్మన్‌గా ఎన్నిక

మహేంద్రదేవ్.. ఆర్థిక సేవలు భేష్



సూర్యదేవర మహేంద్రదేవ్

తెనాలి: మహేంద్రదేవ్ సంజీవదేవ్, సులోచనాదేవి దంపతులకు 1957 సెప్టెంబరు 27న జన్మించారు. తుమ్మపూడి, రేవేంద్రపాడులో పదోతరగతి వరకు, విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీలో బీఏ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంఏ చేశారు. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో 1981లో ఎం.ఫిల్, 1988లో పీహెచ్‌డీ చేశారు. 1993లో అమెరికాలోని యేల్ యూనివర్సిటీ, ఎకనామిక్ గ్రోత్ సెంటర్లో పోస్ట్ డాక్టోరల్ కోర్సు చేశారు. పీహెచ్‌డీ తర్వాత ముంబై 'ఇందిరాగాంధీ ఇనిస్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ రీసెర్చ్' (ఐజీఐడీఆర్)లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం ఆరంభించారు. 1991లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 1999లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. తర్వాత హైదరాబాద్‌లోని 'సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్' (సెస్) డైరెక్టర్‌గా, తర్వాత కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం (సీఏసీపీ) చైర్మన్ అయ్యారు.

మహేంద్రదేవ్.. పేరు వింటే బెంగాలీ నామధేయంలా అనిపిస్తున్నా ఆయన అచ్చతెలుగు వ్యక్తి. కళాతపస్వి సూర్యదేవర సంజీవదేవ్ కుమారుడు. తెనాలి- విజయవాడ రహదారిలోని తుమ్మపూడి ఆయన స్వస్థలం. సాహితీవేత్త, చిత్రకారుడు, విమర్శకుడిగానే కాకుండా లేఖా సాహిత్యంతో సంజీవదేవ్ దేశవిదేశాల్లోని ఎందరితోనో అనుబంధాన్ని పెనవేసుకున్నారు. ఆ రంగాలతో ఎలాంటి పరిచయం లేని ఆయన కుమారుడు ప్రొఫెసర్ మహేంద్రదేవ్ ఆర్థికవేత్తగా, ఆర్థిక సలహాదారుగా, కన్సల్టెంట్‌గా మన దేశంలోనే కాదు, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తాజాగా భారత ఆర్థిక సంఘం (ఐఈఏ) చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దక్షిణ భారతదేశం నుంచి ఈ గౌరవాన్ని అందుకుని విఖ్యాతినొందారు.

రైతులతో మమేకమై...

దక్షిణ భారతదేశ రాష్ట్రాల నుంచి సీఏసీపీ చైర్మన్‌గా నియమితులైన తొలి వ్యక్తిగా తన చదువుకు సార్థకత ఏర్పడిందని సంతోషించిన మహేంద్రదేవ్, తన పదవితో దేశవ్యాప్తంగా రైతులకు ఉపయోగపడాలని భావించారు. ఖరీఫ్, రబీ, చెరకు తదితర పంటలపై ఏటా నివేదిక రూపొందించి, వీటి ఆధారంగా 24 పంటలకు మద్దతు ధరలను సిఫార్సు చేసేవారు. తన బృందంతో కలిసి దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, రైతులతో సదస్సులు నిర్వహిస్తూ సమస్యలను తెలుసుకొంటూ ఆయన గడిపారు. తన పరిధి మేరకు మద్దతు ధరలపై నివేదికలిస్తూ వచ్చారు. వీరి నేతృత్వంలోనే వరికి మద్దతు ధర పెరగటమే కాకుండా అపరాలకు 'మద్దతు' భారీగానే లభించింది.

అంతర్జాతీయ సంస్థలతో కలిసి..

2010 ఆగస్టు నుంచి గతంలో తాను ప్రొఫెసర్‌గా పనిచేసిన ముంబయిలోని ఐజీఐడీఆర్‌కు డైరెక్టర్/వైస్‌ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. అభివృద్ధి అంశాలపై పరిశోధన నిమిత్తం భారత రిజర్వు బ్యాంకు ఏర్పాటుచేసిన సంస్థ ఇది. 1996లో డీమ్డ్ యూనివర్సిటీ హోదా పొందింది. వైస్‌ఛాన్సలర్ హోదాలో మహేంద్రదేవ్ బోధన, పరిశోధన అంశాల పర్యవేక్షణతో పాటు భారతదేశం, విదేశాల్లోని ఇతర సంస్థలతో అనుసంధానం వంటి బాధ్యతలనూ చూస్తున్నారు. యూనిసెఫ్, వరల్డ్ బ్యాంక్, సార్క్ వంటి అంతర్జాతీయ సంస్థలకు ఆయన కన్సల్టెంట్‌గా, సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు.



భార్య, కుమార్తెతో..

దక్షిణ భారతం నుంచి ఏకైక వ్యక్తి...

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఇటీవల జరిగిన భారత ఆర్థిక సంఘం (ఐఈఏ) 100వ సమావేశాల్లో తదుపరి ఐఈఏ అధ్యక్షుడిగా మహేంద్రదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారత దేశవ్యాప్తంగా ఏడు వేలమంది ఆర్థికవేత్తలు సభ్యులుగా ఉండే ఈ ప్రతిష్టాత్మక సంస్థకు దక్షిణ భారతదేశం నుంచి ఎన్నికైన తొలి వ్యక్తి మహేంద్రదేవ్. మూడేళ్ల తన పదవీకాలంలో దేశప్రగతికి ఆర్థికవేత్తల సిఫారస్‌లను క్రోడీకరించి, ప్రభుత్వానికి నివేదించడం, యూనివర్సిటీల్లో ఆర్థిక అంశాల్లో బోధన మెరుగుదలకు సూచనలివ్వడం వంటి ప్రతిష్టాత్మక పనులు ఆయన చేయనున్నారు.



జ్యోతి వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న రమణారావు, భూపాల్‌రెడ్డి, విజ్ఞాన్ రత్తయ్య



మహోత్సవ్‌లో కబడ్డీ హంగామా..

అట్టహాసంగా విజ్ఞాన్ మహోత్సవ్ ప్రారంభం

చేబ్రోలు: మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో శుక్రవారం ఘనంగా 'విజ్ఞాన్ మహోత్సవ్- 2018' ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సంబరంలో తొలిరోజు వాలీబాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు అరికపూడి రమణారావు, విజ్ఞాన్ అధినేత రత్తయ్య, వర్సిటీ వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు, వీసీ ఎం.వైఏ.స్.ప్రసాద్, విజయవాడ ఆదాయపన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎం.భూపాల్‌రెడ్డి, కన్వీనర్ విధు కాంప్రుత్, ఆయా విభాగాల డీన్లు, మాట్లాడారు. క్రీడాజ్యోతిని వెలిగించారు. విద్యార్థులు అతిథులకు గౌరవ వందనమిచ్చారు. కళాశాల మైదానంలో కవాతు నిర్వహించారు. వేడుకలకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 2 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. పలు క్రీడాంశాల్లో పాల్గొన్నారు. శనివారం జరిగే మహోత్సవ్ ముగింపు కార్యక్రమానికి ఒలంపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

పరిశోధనలు కొనసాగితేనే అభివృద్ధి

డీఆర్డీవో విశ్రాంత శాస్త్రవేత్త లక్ష్మీనారాయణ

తాడేపల్లి రూరల్: భారత్‌లో పరిశోధనల పరంపర కొనసాగితే భవిష్యత్తులో టెక్నాలజీ పరంగా భారత్ అగ్రస్థానంలో ఉంటుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని డీఆర్డీవో విశ్రాంతి శాస్త్రవేత్త డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిధిలోని కోనేరు లక్ష్మయ్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఐఈఈఈ అనే సంస్థతో కలిసి 'సిగ్నల్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సిస్టం' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. వర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అధ్యాపక పరిశోధకులను, సంస్థల డైరెక్టర్లను ఒకే వేదికపైకి తీసుకురావాలని పేర్కొన్నారు. గురువారం, శుక్రవారాల్లో జరిగిన ఈ సమావేశాల్లో అంతర్జాతీయ స్థాయి నుంచి దేశవిదేశాల నుంచి 216 మంది పరిశోధకులు పత్రాలు సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటి ఆఫ్ నార్త్ కోర్గోనియా ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్‌కర్నాడ్ 'ఎంబెడెడ్ సిస్టమ్స్', 'టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్స్' అనే అంశాలపై విద్యార్థులతో పరిశోధనలు చేయించారు. 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సమావేశం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారిందరికీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ జేమ్స్‌కర్నాడ్

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.

రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.


పూరించండి



పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తి చేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుగా కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ప్రయత్నించి చూద్దాం!



పూరించండి – జవాబు
Vampire Bat




పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.



toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



భక్తి సోపానం



అధ్యాత్మికత గురించి ప్రసంగిస్తున్న గాయత్రీ పరివార్

మంగళగిరి రూరల్: అఖిల విశ్వగాయత్రీ పరివార్ అధ్వర్యంలో ఆశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం శుక్రవారం మంగళగిరి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో వైభవంగా ప్రారంభమైంది. అనంతరం రెండు వేల మందికిపైగా భక్తులు కలశాలతో కల్యాణ మండపం నుంచి గాలిగోపురం, గౌతమ బుద్ధరోడ్ మీదుగా ఎన్ఆర్ఐ కళాశాల ప్రాంగణం వరకు మంగళ శోభ యాత్ర నిర్వహించారు. అఖిల విశ్వగాయత్రీ పరివార్ హరిద్వార్ బృందంచే నిర్వహించిన కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. శ్రీరామశర్మ పండితుల మీద ఏర్పాటు చేసిన ప్రదర్శనశాల ఆకట్టుకుంది.



హాజరైన భక్తులు

కట్టలు తెగిన అక్రమాలు

- నరసరావుపేట రెవెన్యూ సిబ్బంది అవినీతి లీలలు
- పెచ్చుమీరుతున్న అక్రమాలు
- ప్రైవేటు వ్యక్తులతో డబ్బుల వసూళ్లు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం



GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT

CERTIFICATE OF RESIDENCE

This is to certify that Sri/Smt/Kum. Ravuri Ravi ... R. Bapaiah Chowdary resident of H.No. 12-3-35/1 Prakashnagar ... Narasaraopet ... Guntur ... Narasaraopet ... 10 years, in words Ten years

This certificate is issued for the purpose of Kidney donar

Signature of Mandal Revenue Officer

కిడ్నీ దానానికి వెంకటేశ్వర్లు నాయక్‌కు రావూరి రవి పేరుతో తహసీల్దార్ నుంచి మంజూరైన సర్టిఫికెట్

నరసరావుపేటటౌన్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న అక్రమాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత కొద్దికాలం నుంచి సిబ్బంది చేస్తున్న అక్రమాలకు అడ్డూఅదుపూ లేకుండాపోతోంది.. వార్దా తుఫాను బాధితులకు ఇవ్వాల్సిన ఆర్థిక సహాయంలో సిబ్బంది చేతివాటం చూపించారన్న ఫిర్యాదు సీసీఎల్ఏకు అందింది. దీంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆర్డీవోకు ఆదేశాలు వచ్చాయి. అయితే రాజకీయ ఒత్తిళ్ల కారణంగా విచారణ ఆదిలోనే ఆగిపోయిందన్న విమర్శలు వినిపించాయి. రావిపాడు గ్రామానికి చెందిన అరటికాయల వ్యాపారి ఇన్నయ్య గతేడాదిలో మృతి చెందగా అతని వద్ద పని చేసిన వ్యక్తికి లీగల్‌హెయిర్ సర్టిఫికెట్ మంజూరు చేశారు. ఈ పని చక్కదిద్దడంలో లక్షల రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో ఎమ్మార్వో సంతకాన్ని సైతం దుర్వినియోగం చేసి సర్టిఫికెట్ ఇచ్చారు. దీంతో తహసీల్దార్ విజయ జ్యోతి కుమారి ఈ అక్రమ లీగల్‌హెయిర్ సర్టిఫికెట్ జారీపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్ పోలీసులకు ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేశారు.



mee seva | మీ సేవ

AP11 5321268 1

GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT

Family Member Certificate

(As per G.O.Ms.No.145, Revenue(Ser.II) Department, Dated 25.04.2015)
(As per G.O.Ms.No.237, Revenue(Ser.II) Department, Dated 30.06.2015)
(As per G.O.Ms.No.177, Revenue(Ser.II) Department, Dated 29.04.2016)

This is to certify that Late Sri/Srimathi/Kumari PUTTI INNAIAH S/o /D/o /W/o /F/o /M/o /G/o of Sri/Srimathi/Master/Kumari PUTTI DUSHTENAYYA of 11-28-3/90, PRASHANTHI NAGAR, NARASARAOPETA (R) and Narasaraopeta (Village & Mandal), Guntur (District) (Aadhaar No/Aadhaar Enrolment No) ******* who died on 07/07/2016 (As per death certificate enclosed) has the following Family Members.

S.No	Name of the Family Member	Relationship with deceased	Age (Years)	Marital Status	Aadhar No./Aadhar Enrolment No
1	PUTTI RAMESH	Son	32	Married	310904283421
2	PUTTI NAGAMANI	Wife	62	Married	942131029603

To,
PUTTI NAGAMANI
11-28-3/90, PRASHANTHI NAGAR, NARASARAOPETA (R)

Certified By
Name : CH. VIJAYA JYOTHI KUMARI

తహసీల్దార్ సంతకం దుర్వినియోగంతో జారీ అయిన లీగల్‌హెయిర్ సర్టిఫికెట్

పోలీసుల అదుపులో నిందితుడు

కిడ్నీ రాకెట్ వ్యవహారంలో వెంకటేశ్వర్లు నాయక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అతడిచ్చిన సమాచారంతో కిడ్నీ మార్పిడి అనుమతికి సిఫార్సు చేసిన అధికార పార్టీ నాయకుడి కారు డ్రైవర్‌నూ అదుపులోకి తీసుకొన్నట్టు తెలిసింది. అక్రమ పద్ధతిలో కిడ్నీ మార్పిడి అనుమతి పత్రం ఇచ్చేందుకు రూ.85 వేల వరకు రెవెన్యూ సిబ్బంది వసూలు చేశారని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం.

అక్రమాలపై చర్యలకు వెనుకడుగు...


అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికార, సిబ్బందికి అధికార పార్టీ పలుకుబడి మెండుగా ఉండటంతో రెవెన్యూ ఉన్నతాధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. సాక్షాత్ మెజిస్ట్రేట్ స్థాయి అధికారి తన సంతకం దుర్వినియోగం చేశారని ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేసినా...నకిలీ ఆధార్‌కార్డుతో అక్రమ కిడ్నీ మార్పిడికి ప్రయత్నించాడని రెండు నెలల క్రితం పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు మాత్రం శూన్యం. దీనంతటికి కారణం అవినీతి సిబ్బందికి ఉన్న రాజకీయ పలుకబడేనని తెలుస్తోంది. పై రెండు ఘటనల్లో రెవెన్యూ సిబ్బంది పాత్ర ఉందని పోలీసు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించుకున్నప్పటికీ పోలీసులు మౌనం వహిస్తున్నారు. ఇకనైనా పోలీస్, రెవెన్యూ ఉన్నతాధికారుల అక్రమాలపై దృష్టి సారించి కట్టడి చేయకుంటే రానున్న రోజుల్లో స్థానిక తహసీల్దార్ కార్యాలయం అక్రమాలకు ఆలవాలంగా మారుతుంది.

తాజాగా..

ఈ సంఘటనలు మరువక ముందే నకిలీ ఆధార్‌కార్డుతో కిడ్నీ మార్పిడికి వచ్చిన ధరఖాస్తును ఎటువంటి విచారణ లేకుండా మంజూరు చేశారు. దుర్గి మండలం చందకుంట తండాకు చెందిన ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్ తన పేరు రావూరి రవి ప్రకాష్‌నగర్‌లో నివాసముంటున్నట్లుగా నకిలీ ఆధార్ కార్డు సృష్టించి అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ వ్యవహారంలో రెవెన్యూ సిబ్బంది అవినీతికి పాల్పడి అనుమతి పత్రాన్ని మంజూరు చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు విషయం పోలీసుల విచారణలో బహిర్గతం కావడంతో తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనన్న ఆందోళనతో రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రైవేటు వ్యక్తుల దందా

మీసేవలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల విచారణకు ప్రైవేటు వ్యక్తులు వెళ్లడం రెవెన్యూ అధికారులపై వస్తున్న ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తుంది. వారు పనులు కావాలంటే అడిగినంత ఇవ్వాలంటూ అర్జీదారుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. సిబ్బంది అక్రమ వసూళ్లపై తహసీల్దార్‌కు నేరుగా ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.



Card No
Card Type
F.P Shop No
Name
UID
Head Of Household
Father/Husband Name
Date of Birth
Age
Occupation
Address
Mandal Name
District
Annual Income (Rs.)
LPG Consumer No.
LPG Dealer Name

FAMILY MEMBER DETAILS

S.N	Name	UID	Relation	D.O.B


Issued Date: 03/01/2018 | Candidate's Signature | Tahsildar / ASO Signature

మూడావత్ వెంకటేశ్వర్లు నాయక్ ఒరిజినల్ రేషన్ కార్డు

గుంటూరులోనూ తప్పుడు ధ్రువపత్రాలు

- మలుపులు తిరుగుతున్న శివనాగేశ్వరరావు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ వ్యవహారం
- రెండో దాత గోపీ కూడా తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చినట్లు అనుమానాలు

సాక్షి, గుంటూరు, గుంటూరు మెడికల్: నగరంలోని చంద్రమౌళినగర్‌కు చెందిన చిగురుపాటి శివనాగేశ్వరరావు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ వ్యవహారంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఇద్దరు కిడ్నీ దాతల ఫోన్ నంబర్లు ఒకే సిరీస్‌తో చివరి నంబర్ మాత్రమే తేడా ఉన్న దృశ్యం

గోపీ వివరాలూ తేడానే..

తొలుత నరసరావుపేటలో కిడ్నీ దాతపై కేసు నమోదవడంతో గుంటూరు అంకమ్మనగర్‌కు చెందిన దేవరాజుగట్టు గోపీ కిడ్నీ దానం చేసేందుకు వచ్చారని వేదాంత ఆస్పత్రి వైద్యులను అక్టోబర్‌లో కలిశారు. అనుమతులు వచ్చాకా డిసెంబర్‌లో నాగేశ్వరరావుకు గుండె బలహీనంగా ఉందని ఆపరేషన్ చేయబోమని వైద్యులు చెప్పారు. దీంతో విజయవాడ ఆయుష్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించారు.

ఆరు రోజుల్లోనే అనుమతులు...

చిగురుపాటి నాగేశ్వరరావు 25-11-2017న గుంటూరు జీజీహెచ్‌లో దరఖాస్తు చేసుకోగా 1-12-2017న అనుమతులు ఇచ్చారు. కిడ్నీ దాత దేవరాజుగట్టు గోపీ ఇచ్చిన అడ్రస్ ప్రూఫ్‌లో ఆ పేరుతో ఎవరూ లేకపోవటం, ఖాళీ స్థలం ఉండటంతో ఆపరేషన్‌లో ఏదైనా మతలబు జరిగిందేమోననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అడ్రసులో చూపిన అంకమ్మనగర్ నగరంపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో ఉండగా, రోగీ, కిడ్నీ దాత ఇద్దరికీ పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో క్లియరెన్స్ వచ్చింది. కిడ్నీ దాతలుగా వచ్చిన రవి, గోపీ ఫోన్ నంబర్లు చివరి నంబర్ ఒక్కటి మాత్రమే తేడా ఉండడం గమనార్హం. కేవలం ఆరు రోజుల్లోనే జీజీహెచ్ అధికారులు కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు అనుమతులు జారీ చేయటంపైనా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కిడ్నీ రాకెట్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

ప్రజా సంఘాల డిమాండ్



ఆందోళన నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

నరసరావుపేటటౌన్: పేద ప్రజల కిడ్నీలతో వ్యాపారం చేస్తున్న అక్రమార్కులు, వారికి సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరింపించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పలు సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని కిడ్నీ రాకెట్ ముఠా అక్రమ వ్యాపారాలకు తెర తీసిందన్నారు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి అక్రమ పద్ధతిలో కిడ్నీ మార్పిడి అనుమతులు ఇచ్చారని మండిపడ్డారు. అక్రమార్కులకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్న కారణంగా కేసు నీరుకారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

గొర్రె/మేకల యూనిట్ల ఏర్పాటుతో లాభాలు



- ఎస్సీ, ఎస్టీలకు మంచి అవకాశం
- 75 శాతం రాయితీలతో రైతులకు ప్రోత్సాహం
- వ్యవసాయ పంటలకు ప్రత్యామ్నాయం పశుపోషణే



టి. శంకరరావు

యడ్లపాడు: రైతుబిడ్డలు ఏ పంటను సాగు చేసినా ప్రకృతి వైపరీత్యాలతో సరైన దిగుబడులు రాక... వచ్చినా అరకొర ఉత్పత్తులకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించక పెట్టుబడులు సైతం రాక తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది. కరువు, కాటకాలను జయించడానికి వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా రైతులు పశుపోషణ, గొర్రెల పెంపకాన్ని చేపట్టేలా ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతోంది. ఆయా పథకాలను సద్వినియోగం చేసుకుంటే తప్పక వారి కుటుంబాలు నష్టాల బారినుంచి బయటపడి కొంత ఆర్థిక పరిపుష్టిని సాధించవచ్చని భావిస్తోంది. ఈ దిశగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా గొర్రెలు/మేకల పెంపకానికి పశుసంవర్ధక శాఖ మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. వర్షాలు తక్కువ ఉండే ప్రాంతాల్లో మేకలు, గొర్రెల పెంపకం వల్ల తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాన్ని పొందే వీలుందని యడ్లపాడు మండలంలోని తిమ్మాపురం పశువైద్యశాల వైద్యుడు డాక్టర్ టి.శంకరరావు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంటల సాగుతో పోల్చితే గొర్రెల పెంపకమే మంచి లాభదాయకమని చెబుతున్నారు.

మిని గొర్రె/మేకల యూనిట్ల ఏర్పాటు

మినిగొర్రె/మేకల యూనిట్లు ఏర్పాటు చేసుకునే రైతులకు మంచి లాభాలు వస్తాయని, ఇందుకు తమ శాఖ నుంచి అధిక రాయితీలతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నట్టు డాక్టర్ శంకరరావు తెలిపారు. ప్రభుత్వం ఒక్కొక్క యూనిట్‌కు రూ.30 వేలు రుణాన్ని అందిస్తుంది. వీటిలో 5 గొర్రెలు, లేదా మేకలు (ఆడ), ఒక మగ జీవాన్ని అందిస్తున్నారు.

ఎస్సీ,ఎస్టీలకు 75 శాతం రాయితీ

మినీ గొర్రె/మేకల యూనిట్ల ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రుణాలను అందిస్తారు. ఆయా రుణాలను ప్రధానంగా సంచార జాతుల ఆర్థిక పరిపుష్టికి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు 75 శాతం రాయితీని ఇస్తోంది. బీసీలు, ఇతరులు 50 శాతం రాయితీని పొందే అవకాశం కల్పిస్తోంది. ఈ పథకాన్ని పొందేందుకు ఎస్సీ,ఎస్టీలు అయితే రూ.7,500, బీసీ, ఇతరులు రూ.1500 చొప్పున భాగస్వామ్య వాటా సిద్ధం చేసుకోవాలి.

ఆదాయం ఇలా..

పథకం ద్వారా సుమారు ఏడాది వయస్సున్న గొర్రె/మేక పిల్లల్ని ఇస్తారు. వీటిని పెంపకందారులు జాగ్రత్తగా యాజమాన్య పద్ధతులను పాటిస్తూ పోషించుకుంటే కేవలం ఏడాది కాలంలోనే ఒక్కొక్కటి రూ.10వేల విలువ కలిగిన జీవాలుగా తయారవుతాయి. రెండో ఏట వాటి సంతానం మొదలవుతుంది. ఒక్కొక్క జీవం ఒకటి లేదా రెండు పిల్లల్ని పెడుతుంది. వాటిలో మగ సంతానాన్ని విక్రయించుకుంటూ ఆడవాటిని పోషించుకుంటే పిల్లలతో పాటే ఆదాయం వృద్ధి చెందుతుంది. ఇలా ప్రతి ఏడాదికి రూ.50 వేల ఆదాయం వృద్ధి చేసుకోవచ్చు.

వ్యాధులు రాకుండా ఉచిత వ్యాక్సిన్‌లు

గొర్రెలు, మేకల్లో ప్రధానంగా నాలుగు రకాల వ్యాధులు ప్రబలుతుంటాయి. షీప్‌ఫాక్స్ (మసూచి), చిటుకు రోగం, నీలినాలుక రోగం, చీడపారుడు వ్యాధి వంటివి సాధారణంగా వస్తుంటాయి. వీటి నివారణకు పశువైద్యశాలలో ఉచితంగానే వ్యాక్సిన్లు అందిస్తున్నారు. మసూచికి నవంబర్, డిసెంబర్ మాసాల్లో, చిటుకు రోగానికి (మే, జూన్), నీలినాలుక వ్యాధికి (ఏప్రిల్, మే), చీడపారుడుకు (అక్టోబర్, నవంబర్) టీకాలు వేస్తారు. డీవార్మింగ్ (నట్టల నివారణకు) ఏడాదిలో రెండు దఫాలు ఉచింతంగా మందులు వేస్తారు.

జిల్లాలో 1800 యూనిట్లకు అవకాశం

జిల్లా వ్యాప్తంగా ఈ పథకానికి ఎస్సీలకు 300 యూనిట్లు మంజూరు కాగా, ఎస్టీలకు 1500 యూనిట్లు కేటాయించారు. బీసీ, ఇతరులకు కేటాయించిన యూనిట్లు లక్ష్యం పూర్తయ్యాయి. గత సంవత్సరం డిసెంబర్ చివరి నాటికే ఈ పథకం పొందేందుకు దరఖాస్తులు పెట్టుకోవాలని పశుసంవర్ధక శాఖ గడువు ప్రకటించింది. కాని లక్ష్యంకు సరిపడ అర్జీలు లబ్ధిదారుల నుంచి రాకపోవడంతో 2018 జనవరి చివరి వరకు స్వీకరిస్తున్నట్టు వివరించారు.

ఇలా దరఖాస్తు చేసుకోవాలి...

తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబ సభ్యులు ఎవరైనా ఈ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను స్థానికంగా ఉన్న పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయి. వాటిని గ్రామ పంచాయతీ ఆమోదం, పశువైద్యశాల వైద్యుడి సంతకాలను చేయించాలి. అర్జీపై లబ్ధిదారుడి పాస్‌పోర్టు సైజు ఫొటోను అంటించి, ఆధార్, కుల, ఆదాయ సర్టిఫికెట్లను జత చేయాలి. పూర్తి చేసిన దరఖాస్తును గ్రామం పరిధిలోని పశువైద్యశాలలో అందిస్తే సరిపోతుంది. వారు జిల్లా అధికారులకు పంపించి ఆన్‌లైన్ చేయిస్తారు. లక్ష్యానికి మించి అర్జీలు వస్తే దశల వారీగా ఇస్తారు.

మట్టిపెళ్లలు పడి కూలీ మృతి

మాచర్ల: పట్టణంలోని చంద్రవంక వాగు శివారులో ఇసుక తవ్వేందుకు వెళ్లిన ఓ కూలి మట్టిపెళ్లలు పడి ఊపిరాడక మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని 27వ వార్డుకు చెందిన ఉప్పుతోళ్ల అంజి (60) మరో ముగ్గురు కూలీలతో కలిసి చంద్రవంక శివారు ప్రాంతంలో ట్రాక్టర్‌లో ఇసుక తోలేందుకు వెళ్లాడు. ఇసుక తవ్వుతుండగా ఇసుకపై ఉన్న మట్టి పెళ్లలు విరిగిపడడంతో అంజి వాటి మధ్య ఇరుక్కుపోయి ఊపిరాడక మృతిచెందాడు. తోటి కూలీలు పరుగుపరుగున వచ్చి అంజి మృతి చెందినట్టు గుర్తించి బంధువులు సమాచారం చెప్పారు. తమను కూలి పనులకు ట్రాక్టర్ యజమాని ఉప్పుతోళ్ళ ఆనందరావు తీసుకెళ్లాడని, ఇసుక కోసం తవ్వకాలు జరుపుతుండగా అంజి మృతిచెందినట్లు మృతుడి బంధువులు లక్ష్మయ్య, సోదరి అనసూయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు అర్బన్ సీఐ ఎస్.సాంబశివరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

నాయీబ్రాహ్మణ సదస్సును జయప్రదం చేయండి

నెహ్రూనగర్(గుంటూరు): విజయవాడలోని శ్రీరామ ఫంక్షన్ ప్యాలెస్‌లో ఆదివారం నిర్వహించనున్న నాయీబ్రాహ్మణ ఐక్య సదస్సును జయప్రదం చేయాలని నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కనకరావు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. నాయీబ్రాహ్మణ సంఘాలన్నీ ఒకే వేదిక కిందకు రావడం, నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, వివాహ పరిచయ వేదిక నిర్వహించడం శుభ పరిణామమన్నారు. నాయీబ్రాహ్మణులంతా ఈ సదస్సుకు హాజరు కావాలన్నారు,

ప్రకృతి వ్యవసాయంలో ఆవుల పాత్ర కీలకం

- ప్రపంచంలోకెల్లా మన దేశవాళీ ఆవులు ఎంతో ఉన్నతమైనవి
- ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్‌పాలేకర్

ఏఎన్‌యూ: భారతీయ దేశవాళీ ఆవు ఎంతో ఉన్నతమైనదని, దానిలో ఉన్న లక్షణాలను గుర్తించిన పలు దేశాలు మన దేశవాళీ ఆవులను దిగుమతి చేసుకుంటుంటే అవగాహనలేని మనం వివిధ అంశాలకు అకర్షితులమై విదేశీ ఆవులను దిగుమతి చేసుకుంటున్నామని ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్‌పాలేకర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై ఏఎన్‌యూ ఎదురుగా ఉన్న బైబిల్ మిషన్ మైదానంలో రైతులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు భారతీయ దేశవాళీ ఆవుల ఔన్నత్యాన్ని, ఆవశ్యకతను రైతులకు, సమాజానికి తెలియజేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం, ప్రకృతి పరిరక్షణలో ఆవులపాత్ర ఎంతో కీలకమని, భారతీయ దేశవాళీ ఆవుల్లో ఒంగోలు జాతి ఆవులకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయదారులు ఆవుల ఔన్నత్యాన్ని అందరికీ తెలియజేయాలని కోరారు. మన దేశంలో 35 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, ఈ భూమి అంతటిలో ఆవుపేడతో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు 350 కోట్ల ఆవులు కావాలన్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న భూమికి అయితే 4కోట్ల ఆవులు సరిపోతాయన్నారు. ప్రస్తుతం మన దేశంలో 8 కోట్ల ఆవులు ఉన్నాయన్నారు. సౌరాష్ట్ర, ఉత్తర గుజరాత్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, ఉత్తర కర్నాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పాటు ఈశాన్య ప్రాంతంలో కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఆవులు అధికంగా ఉన్నాయని చెప్పారు. ఆవులు అధికంగా ఉన్న బుందేల్‌ఖండ్ ప్రాంతం ఇతర ప్రాంతాలకు ఆవులను ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. వాటిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో ఆవులు కబేళాలకు తరలి వెళుతున్నాయని, గోవుల నిజమైన సంరక్షకులు రైతులేనని చెప్పారు. రైతుకు వ్యవసాయం ఖర్చు తగ్గించేందుకు, అధిక దిగుబడి ఇచ్చేందుకు ఉత్తమ మార్గం ఆవుపేడతో కూడిన ప్రకృతి వ్యవసాయమేనన్నారు.





హాజరైన రైతులు, (ఇన్‌సెట్‌లో) ప్రసంగిస్తున్న ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్‌పాలేకర్

నత్రాణములు పుట్టే కర్మాగారం ఆవు పేగు

మొక్కల ఎదుగుదల, అధిక దిగుబడిలో సహజీవి నత్రాణములు, అసహజీవి నత్రాణములు ఎంతో కీలకమని సుభాష్ పాలేకర్ తెలిపారు. వీటిని అధికంగా పుట్టే ఏకైక కర్మాగారం దేశీ ఆవు ప్రేగులని, పంట ఎదుగుదలకు అవసరమైన నత్రజని, జీవామృతం, ఘనజీవామృతం, వంటి వాటిని దీని ద్వారా పొందవచ్చన్నారు. మొక్కలకు కావాల్సిన ఫాస్ఫేట్ కూడా పేడలో ఉంటుందని చెప్పారు. అడవి ఆకుల్లో ఏకకణ ఫాస్ఫేట్ ఉన్నట్టు మనకు స్పష్టమవుతోందన్నారు. నేలలోని బహుకణ రూపంలోని పొటాష్‌ను బేసిలాస్ సిలికాన్ అనే సూక్ష్మజీవులు ఏక కణరూపంలోకి మార్చి నత్రజనిని మొక్కలకు అందిస్తున్నాయన్నారు.

యార్డులో 45,309 బస్తాల మిర్చి అమ్మకం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 44,585 బస్తాల మిర్చి రాగా, గత నిల్వలతో కలిపి 45,309 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.2,000 నుంచి రూ.9,800 వరకు ధర లభించింది. నాన్ ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,000 నుంచి రూ.12,500 వరకు ధర పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాళ్లకు రూ.1,800 నుంచి రూ.9,500 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,400 నుంచి రూ.13,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.500 నుంచి రూ.5,000 వరకు ధర లభించింది. యార్డులో ఇంకా 3,427 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్టు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

ఆసియా, పసిఫిక్ దేశాలకు తపాలా సర్వీసులు

తెనాలి: భారత తపాలా శాఖ ఆసియా, పసిఫిక్ దేశాలకు పార్శిళ్లు, ఉత్తరాల సరఫరాకు కొత్తగా అంతర్జాతీయ ట్రాక్‌డ్ పాకెట్ సర్వీస్‌ను గతేడాది అక్టోబరు 9వ తేదీ నుంచి ప్రారంభించినట్టు తెనాలి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.హరికృష్ణప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సదుపాయం కింద రెండు కిలోల బరువు వరకు పార్శిళ్లు లేదా ఉత్తరాలను పంపుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమీప తపాల కార్యాలయాన్ని సంప్రదించి వివరాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

రెట్టించిన ఉత్సాహం 'సాక్షి'కే సాధ్యం

- ఉత్సాహంగా కొనసాగుతున్న సాక్షి పండుగ సంబరాలు
- 12వ రోజు డ్రా విజేత షేక్ ఖాజా కార్పొరేట్ వెంచర్స్ కస్టమర్



డ్రా తీస్తున్న 11వ రోజు విజేత చిత్రం తేజస్విని

ఎస్‌వీఎస్‌కాలని(గుంటూరు): గుంటూరులో సాక్షి పండుగ సంబరాలు కొనుగోలుదారులకు లెక్కలేనన్ని బహుమతులు అందిస్తోంది. ఆహ్లాద వాతావరణంలో పెద్దసంఖ్యలో కస్టమర్ల సందడి నడుమ నగరంలోని ఏసీ కళాశాల కూడలిలోని సరిపూడి సుజికి షోరూంలో శుక్రవారం సాక్షి పండుగ సంబరాలు 12వ రోజు లక్కీడ్రా విజేతలను ప్రకటించారు. 11వ రోజు డ్రాలో రూ.లక్ష నగదు గెలుపొందిన విజేత చిత్రం తేజస్విని 12 రోజు నాటి లక్కీ విజేతను డ్రా తీసి ఎంపిక చేశారు. ఈ డ్రాలో కార్పొరేట్ వెంచర్స్ కస్టమర్ షేక్ ఖాజా విజేతగా నిలిచి రూ.లక్ష నగదు బహుమతిని గెలుపొందారు. సరిపూడి సుజికి మేనేజింగ్ డైరెక్టర్ సరిపూడి అనీల్‌కుమార్ , సరిపూడి సుజుకి జిల్లా మేనేజర్ వి.ఎన్.ఆచార్యులు, సుజుకి అటోమొబైల్స్ ఏపీ సేల్స్ మేనేజర్ సంజయ్‌కుదేకర్, పలువురు కస్టమర్‌లు డ్రా తీసి ఐదు కన్సొలేషన్ బహుమతులకు విజేతలను ఎంపిక చేశారు. ఎంతో పారదర్శకంగా, ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్న ఈ డ్రా పట్ల కస్టమర్‌లు తమ హర్షం వ్యక్తంచేస్తున్నారు.

కొనుగోలుదారుల బారులు

గుంటూరులో కొనసాగుతున్న సాక్షి పండుగ సంబరాలు విశేష ప్రజాధరణ చూరగొనడంతోపాటు, కొనుగోలుదారులకు ఆశ్చర్యాన్ని కలిగించే బహుమతులు అందిస్తున్నాయి. కొనుగోలుదారుల్లో లక్షాధికారి అయ్యే అదృష్టం రోజుకు ఒకరిని వరిస్తోంది. 12వ రోజైన శుక్రవారం చేపట్టిన లక్కీడ్రా విజేతల ఎంపిక ప్రక్రియకు కస్టమర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని సరిపూడి సుజికి మేనేజింగ్ డైరెక్టర్ సరిపూడి అనీల్‌కుమార్ హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షి మీడియా గ్రూప్ గుంటూరులో తొలిసారిగా చేపట్టిన సాక్షిపండుగ సంబరాలు కొనుగోలుదారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతోందన్నారు.డ్రా తీసిన చిత్రం తేజస్విని మాట్లాడుతూ లక్షల మంది కస్టమర్లలో రూ.లక్ష లక్కీ డిప్ తననే వరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, యాడ్స్ మేనేజర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రా విజేతలు వీరే

సాక్షి పండుగ సంబరాలులో భాగంగా 12వ రోజు శుక్రవారం నిర్వహించిన డ్రాలో కార్పొరేట్ వెంచర్స్ కస్టమర్ షేక్ ఖాజా బంపర్ బహుమతి రూ.లక్ష నగదును గెలుపొందారు. మొదటి కన్సొలేషన్ బహుమతిని సాయిసిద్దార్థ్ కన్‌స్ట్రక్షన్స్ (విజయ్‌డి జిటల్స్), రెండో కన్సొలేషన్ ఎం.శ్రీనివాసరెడ్డి(విజయ్ డిజిటల్స్). మూడో కన్సొలేషన్ ఎం.వెంకటరెడ్డి(విజయ్ డిజిటల్స్) నాలుగో కన్సొలేషన్ సుక్రేష్ (ఆష్షన్స్ మొబైల్స్), ఐదో కన్సొలేషన్ టి.సుబ్బారావు(విజయ్‌డిజిటల్స్) గెలుపొందారు.

స్పాన్సర్లు వీరే

సాక్షి పండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తోంది. స్పాన్సర్‌గా విజేత సూపర్ మార్కెట్, పవర్డ్ బై గా ఆష్షన్ మొబైల్స్, కోస్పాన్సర్‌గా సరిపూడి సుజుకి, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, ఠాగూర్ మోడరన్ రైస్‌మిల్ వ్యవహరిస్తున్నాయి. గిఫ్ట్ స్పాన్సర్‌గా ట్రిప్లెక్స్ సోప్స్, స్మార్ట్‌లైఫ్, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంటనూనెలు, బాలాజి స్వీట్స్ వ్యవహరిస్తున్నాయి.

ఆనందంగా ఉంది



లక్కీడ్రాలో తనకు రూ.లక్ష వరించడం ఎంతో సంతోషంగా ఉంది. డ్రా విజేతలకు నేరుగా సాక్షి పండుగ సంబరాలు నిర్వహకులు ఫోన్ చేసి చెప్పడం, పారదర్శకంగా డ్రా ను నిర్వహించడం హర్షించదగ్గ విషయం. సాధారణ మధ్యతరగతి ప్రజానీకానికి సాక్షి పండుగ సంబరాలు ఒక వరమనే చెప్పాలి. ఇంత మంచి కార్యక్రమాలు చేపడుతున్న సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

చిత్రం తేజస్విని– 11వ రోజు డ్రా విజేత

కస్టమర్ల నుంచి విశేష ఆదరణ



మొదటిసారిగా గుంటూరులో ప్రవేశపెట్టిన సాక్షి పండుగ సంబరాల్లో తాము భాగస్వాములం కావడం కొత్త అనుభూతిస్తోంది. ఏసీ కళాశాల కూడలిలోని సరిపూడి సుజుకి షోరూంలో నిర్వహించిన ఈ డ్రా ప్రక్రియ పారదర్శకంగా కొనసాగింది. మా షోరూంకు కస్టమర్లు ఆసక్తిగా వస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు కస్టమర్లలో రెట్టించిన ఉత్సాహాన్ని అందిస్తాయనడంలో సందేహంలేదు.

సరిపూడి అనీల్‌కుమార్ – ఎం.డి., సరిపూడి సుజుకి

జాతీయ తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు

గుంటూరు స్పోర్ట్స్: కోల్‌కత్తాలో జరగనున్న 37వ తైక్వాండో జాతీయ ఛాంపియన్ షిప్‌లో జిల్లా క్రీడాకారులు పాల్గొననున్నారని తైక్వాండో అకాడమి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ పి.చైతన్య కుమార్ వెల్లడించారు. శుక్రవారం బ్రాడీపేటలోని అకాడమిలో జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా చైతన్య మాట్లాడుతూ జాతీయ తైక్వాండో పోటీలకు 26 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జీత్‌కునెడో రాష్ట్ర కార్యదర్శి పి.ఎల్.శ్రీనివాసరావు, శిక్షకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'మనస్సు చెక్కిన శిల్పం'



పాతగుంటూరు: నగరంలోని వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో అజో విభో కందాళం ఫౌండేషన్ రజతోత్సవ సమాహారంలో భాగంగా సంస్కృతీ సంగీత, సాహిత్య, నాటక సంస్థ శుక్రవారం వేడుకలు నిర్వహించింది. కళాకారులు ప్రదర్శించిన 'మనసు చెక్కిన శిల్పం', 'గుర్తు తెలియని శవం', 'బంధాల బరువెంత?' నాటకాలు ఆకట్టుకున్నాయి. ఒంగోలుకు చెందిన ప్రముఖ నాటక దర్శకుడు పాటిబండ్ల ఆనందరావుకు నిర్వాహకులు ప్రశంసా పత్రం, రూ.25 వేల నగదు బహుమతి అందజేశారు. సభకు రాష్ట్ర ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టర్ పెద్ది రామారావు అధ్యక్షత వహించారు. అతిథులుగా భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డి.విజయ భాస్కర్, కార్యనిర్వాహక కార్యదర్శి సాకం నాగరాజు, భాస్కర్, హనుమత్ కొంపెల్ల పాల్గొన్నారు.

సచివాలయ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతుల ప్రదానం

సాక్షి, అమరావతి: సచివాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్–2017 విజేతలకు సచివాలయంలో శుక్రవారం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, టూరిజం శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాలు బహుమతులు అందజేశారు. క్రికెట్, రన్నింగ్, షెటిల్ తదితర పోటీలలో పురుష, మహిళా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ నూతన రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహించిన సచివాలయ ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగులు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఈ పోటీలలో పాల్గొన్నారన్నారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్–2016లో కాంస్య పతకం సాధించిన కె.వెంకట్రావు, సౌత్ ఏషియన్ వెటరన్ టేబుల్ టెన్నీస్ లో రజత పతకం సాధించిన బి.సుజాతలను సభకు పరిచయం చేశారు.

ఏఎన్‌యూ అంతర్‌కళాశాల తైక్వాండో పోటీలు

- సీఆర్ కళాశాలలో ఏఎన్‌యూ జట్ల ఎంపిక
- బాలుర ఓవరాల్ ఛాంపియన్‌గా జేకేసీ, బాలికల్లో చీరాల వైఏ ఉమెన్స్ కళాశాల



బహుమతులు అందిస్తున్న కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారథి, శ్రీనివాసరావు, బుజ్జిబాబు

నాదెండ్ల: గణపవరం చుండి రంగనాయకులు కళాశాలలో శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల తైక్వాండో పోటీలు ముగిశాయి. విశ్వవిద్యాలయం పరిధిలో వివిధ కళాశాలలకు చెందిన 70 మంది క్రీడాకారులు హాజరయ్యారు. బాలురు, బాలికల విభాగాల్లో బరువు ఆధారంగా ఆరు కేటగిరీల్లో పోటీలు జరిగాయి. పోటీలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్ ప్రారంభించారు. బాలుర విభాగంలో గుంటూరు జేకేసీ కళాశాల, బాలికల విభాగంలో చీరాల వైఏ మహిళా కళాశాలలు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను దక్కించుకున్నాయి.

విజేతల వివరాలు... అండర్ 54 కేజీల విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను జి శాంతివరప్రసాద్, పి మహేష్‌బాబు, షేక్ బాషా, అండర్ 58 కేజీల విభాగంలో షేక్ అమీర్, జి పవన్‌కుమార్, పి శ్యాంసన్, 63 కేజీల విభాగంలో సీహెచ్ ప్రసన్నమణికుమార్, రాజకుమార్, నరేంద్ర, 68 కేజీల విభాగంలో అఖిల, డి వెంకట గంగాధర్, కె శ్రీనివాసరావు, 74 కేజీల విభాగంలో సాయితేజ, పిఎన్ వెంకటేశ్వర్లు, కె దివ్యసాయిబాలాజీ, 80 కేజీల విభాగంలో టి మల్లికార్జునరావు, కేఎస్ సాయిమణికంఠలకు దక్కాయి. బాలికల విభాగంలో 46 కేజీల విభాగంలో పింకీ సామ్య, సాయి కిరణ్మయి, వై శ్రీలక్ష్మి, 49 కేజీల విభాగంలో కె మల్లేశ్వరమ్మ, జె శ్రావణి, 53 కేజీల విభాగంలో పి మాధవి, కె శిరీష, 62 కేజీల విభాగంలో పి హిందూజా, ఎం సంధ్యారాణి, 67 కేజీల విభాగంలో వి దుర్గాకళ్యాణి, బి నాగలక్ష్మి, 73 కేజీల విభాగంలో వి వినీత, వి మానసప్రియలు దక్కించుకున్నారు. వీరికి కళాశాల అధ్యక్షుడు చుండి విజయసారథి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ జి మాణిక్యరావు బహుమతులు అందించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అబ్జర్వర్ డాక్టర్ బాబూ, సెలక్షన్ కమిటీ సభ్యుడు వెంకటరావు పోటీలను నిర్వహించారు. పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కళాశాల పీడీ డాక్టర్ ఎం బుజ్జిబాబు వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన రవిశంకర్, సలావుద్దీన్, అంకమ్మరావు, మెర్సిన్‌బాబు, షేక్ రషీద్, డాక్టర్ చుండి వెంకటరావు పాల్గొన్నారు.



జన ఉత్సాహం

Praja Sankalpa Yaatra

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?

రైతు: సోనామసూరి సార్

జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?

రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..

జగన్: ఎంత దిగుబడి వస్తుంది?

రైతు: 25 బస్తాల వరకు..

జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?

రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.

జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?

రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది

జగన్: పాలలో అయినా మిగులుతోందా?

రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..

జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?

రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..